

ప్రజాస్ఫూర్తి

PRAJASPOORTHI TELUGU DAILY

తెలుగు దినపత్రిక

PS NEWS

మేడ్చల్ - మల్కాజిగిరి | ఎడిటర్ - గడ్డమీది బాలరాజు | శనివారం 26-10-2024 | సంపుటి - 21 | సంచిక -190 | రూ : 4 | పేజీలు: 8


# హైడ్రాకు విస్తృత అధికారాలు ఎందుకు

- ప్రభుత్వానికి హైకోర్టు నోటీసులు



హైదరాబాద్ : హైడ్రాకు విస్తృతాధికారాలు ఎందుకు కల్పించారో వివరణ ఇవ్వాలని ప్రభుత్వాన్ని హైకోర్టు ఆదేశించింది. ఈ మేరకు నోటీసులు జారీ చేసింది. హైడ్రాకు విస్తృతాధికారాలు కల్పిస్తూ ప్రభుత్వం జారీ చేసిన ఆర్డినెన్స్‌ను సవాల్ చేస్తూ దాఖలైన పిల్ పై చీఫ్ జస్టిస్ అలోక్ అరాధే, జస్టిస్ జె.శ్రీనివాస్‌రావుతో డివిజన్ బెంచ్ శుక్రవారం విచారణ చేపట్టింది. హైడ్రాకు విస్తృతాధికారాలు కల్పిస్తూ జారీ చేసిన ఆర్డినెన్స్ పై వివరణ ఇవ్వాలని ప్రభుత్వాన్ని ఆదేశించింది. ప్రతివాదులైన రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి, న్యాయ శాఖ కార్యదర్శి, మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ ముఖ్య కార్యదర్శులకు నోటీసులు జారీ చేసింది. తదుపరి విచారణలోగా కౌంటర్లు దాఖలు చేయాలని ఆదేశించింది. విచారణను మూడు వారాలకు వాయిదా వేసింది. కాగా, హైడ్రాకు విస్తృతాధికారాలు కల్పిస్తూ ప్రభుత్వం జారీ చేసిన ఆర్డినెన్స్ 4ను సవాలు చేస్తూ మాజీ కార్పొరేటర్ మంచిరెడ్డి ప్రశాంత్ కుమార్ రెడ్డి (బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్‌రెడ్డి కుమారుడు) హైకోర్టులో పిల్ దాఖలు చేశారు. ఆర్డినెన్స్ చట్టవిరుద్ధమని, దాన్ని సస్పెండ్ చేస్తూ మధ్యంతర ఉత్తర్వులు ఇవ్వాలని కోరారు.




## మెట్రో రెండో దశకు మోక్షమెలా?

- నిధుల సేకరణపై రాష్ట్ర ప్రభుత్వం మల్లగుల్లాలు
- రుణాల సేకరణపై కసరత్తు
- 5 కారిడార్లలో రూ.24,237 కోట్లతో అంచనాలు

హైదరాబాద్:మూసీ ప్రక్షాళన, మెట్రో రెండో దశ ప్రాజెక్టులను ఎంతో ప్రతిష్టాత్మకంగా భావిస్తున్న రాష్ట్ర ప్రభుత్వానికి నిధుల సేకరణ సవాల్‌గా మారింది. రూ.వేల కోట్ల భారీ అంచనాలతో రూపొందించిన ఈ రెండు ప్రాజెక్టులకు జాతీయ, అంతర్జాతీయ బ్యాంకులు, జైకా వంటి సంస్థల నుంచి రుణాలు అందాలి. శంషాబాద్ అంతర్జాతీయ విమానాశ్రయం, ఫోర్త్‌సిటీ, హయత్‌నగర్ తదితర 5 కారిడార్‌లలో మెట్రో రెండో దశ నిర్మాణానికి

తరువాయి 2లో

## చేతిపై ఆన్సర్లతో వచ్చిన మహిళా అభ్యర్థి..

- ఇబ్రహీంపట్నం సీవీఆర్ కాలేజీలో ఘటన
- తదుపరి పరీక్షలు రాయకుండా డీబార్



హైదరాబాద్, అక్టోబర్ 25 : గ్రూప్1 మెయిన్స్ పరీక్షల్లో కాపీయింగ్ ఘటన చోటుచేసుకున్నది. కాపీయింగ్‌కు పాల్పడ్డ అభ్యర్థిని సిబ్బంది రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుకుని డీబార్ చేశారు. అధికారులు తెలిపిన వివరాలు.. శుక్రవారం జరిగిన 'ఎకనామీ అండ్ డెవలప్‌మెంట్' పేపర్ పరీక్షకు ఇబ్రహీపట్నంలోని సీవీఆర్ కాలేజీలో మహబూబ్‌నగర్ జిల్లా ఖానాపూర్‌కు చెందిన లక్ష్మి అనే మహిళా అభ్యర్థి పరీక్షకు హాజరైంది.

తరువాయి 2లో

## లడఖ్లో భారత్, చైనా బలగాలు వెనక్కి

- ఇటీవలి ఒప్పందంతో నాలుగేండ్ల ఉద్రిక్తతకు ముగింపు
- ఈ నెల 29కల్లా బలగాల ఉపసంహరణ పూర్తి



న్యూఢిల్లీ: తూర్పు లడఖ్‌లోని డెమ్‌చోక్, డెప్సాంగ్ ప్రాంతాల నుంచి భారత్, చైనా బలగాల ఉపసంహరణ ప్రక్రియ మొదలైంది. ఈ నెల 29 నాటికి ప్రాసెస్ పూర్తయ్యే అవకాశం ఉందని ఇండియన్ ఆర్మీ వర్గాలు శుక్రవారం వెల్లడించాయి. లైన్ ఆఫ్ యాక్చువల్ కంట్రోల్ (ఎల్ఏసీ) వెంబడి పెట్రోలింగ్ పునరుద్ధరణ,

తరువాయి 2లో



## రూ.30 వేల కోట్ల సమీకరణే లక్ష్యం

### రాష్ట్ర రహదారులన్నింటిపై టోల్?

- మూడు మార్గాల్లో మెట్రో పొడిగింపు
- నేడు క్యాబినెట్ భేటీలో చర్చించే అవకాశం
- కొత్త ఆర్వోర్ చట్టాన్ని ఆమోదించనున్న మంత్రి మండలి

హైదరాబాద్, అక్టోబర్ 25 (నమస్తే తెలంగాణ): రాష్ట్రాన్ని ఆర్థిక ఇబ్బందుల నుంచి గట్టెక్కించేందుకు రాష్ట్ర రహదారులన్నింటి నిర్వహణను ప్రైవేట్‌కు అప్పగించేందుకు ప్రభుత్వం సిద్ధమైనట్టు విశ్వసనీయ వర్గాలు తెలిపాయి. టోల్ వసూలును ఆదాయ వనరుగా చూపి రూ.30వేల కోట్లు రుణాలను సమీకరించేందుకు ప్రణాళికలు రచించినట్టు సమాచారం. శనివారం సచివాలయంలో సీఎం రేవంత్ రెడ్డి అధ్యక్షతన జరుగనున్న క్యాబినెట్ సమావేశంలో ఈ అంశంపై చర్చించి, నిర్ణయం తీసుకోనున్నట్టు తెలిసింది. క్యాబినెట్ సమావేశం వాస్తవానికి ఈ నెల 23న సమావేశం జరగాల్సి ఉండగా, మంత్రులు

తరువాయి 2లో

## కొత్త టీచర్లకు జీతాలెప్పుడో..

- ప్రభుత్వ నిర్ణయంతో సందిగ్ధత
- డిసెంబర్‌లోనే అంటున్న సంఘాలు

హైదరాబాద్, అక్టోబర్ 25 : రాష్ట్రంలో కొత్తగా ఉద్యోగంలో చేరిన డీఎస్సీ 24 టీచర్లకు వేతనాల చెల్లింపు డోలాయమానంలో పడింది. డీఎస్సీ 2024లో భాగంగా 10వేలకు పైగా టీచర్లను నియమించింది. కొత్త టీచర్లకు ఈ నెల 10 నుంచి వేతనాలిస్తామని విద్యాశాఖ వర్గాలు ప్రకటించాయి. ఈ మేరకు కొత్త టీచర్లందరికి అక్టోబర్ 10వ తేదీతోనే అపాయింట్‌మెంట్ ఆర్డర్లు ఇచ్చారు. కానీ ఆర్డర్లు ఇచ్చిన వారం తర్వాత జిల్లాల్లో కౌన్సెలింగ్ నిర్వహించి పోస్టింగ్స్ ఇచ్చారు. కొంత మంది టీచర్లు ఈ నెల 15, మరికొందరు ఈ నెల 17న పాఠశాలల్లో చేరారు. విద్యాశాఖ మాత్రం ఈ నెల 10 నుంచే వేతనాలిస్తామన్నది. పనిచేయని కాలానికి వేతనాలు ఎలా ఇవ్వడమన్న ప్రశ్నలు ఉత్పన్నమవుతున్నాయి. జూన్‌లో చేపట్టిన బదిలీల్లో కొంత మంది టీచర్లు బదిలీ అయ్యారు. కొన్ని పాఠశాలల్లో సింగిల్ టీచర్ ఉన్న కారణంగా టీచర్లను రిలీవ్ చేయలేదు. కొత్త టీచర్లు చేరిన తర్వాత రిలీవ్

తరువాయి 2లో




## భాష లోకల్.. ర్యాగ్‌తో గ్లోబల్

- అడవిలో గోండు భాషలో మాట్లాడినా.. అమెరికా
- అధ్యక్షుడికి అర్థమయ్యేలా మారిపోతుంది
- అందుబాటులోకి 'రిట్రైవల్-అగ్మెంటెడ్ జనరేషన్' టూల్

## లైడిటెక్టర్ టెస్ట్‌కు వచ్చే దమ్ముందా రేవంత్..



- మంత్రుల ఫోన్లు, మా ఫోన్లు ట్యాప్ చేస్తున్నరు
- అది నిజమా? కాదా? చెప్పాలి
- 50 లక్షలతో దొరికినోళ్లను ఏమనాలి?
- 300 రోజులైనా గాల్లో కాంగ్రెస్ గ్యారెంటీలు
- ఆయారాం గయారాం సంస్కృతి కాంగ్రెస్‌దే
- ప్రజల మనసును తిరిగి గెలుచుకుంటాం
- తెలంగాణ భవిష్యత్తు కోసమే కేసీఆర్ ఆరాటం
- ఏబీపీ న్యూస్ సదరన్ సమ్మిట్‌లో కేటీఆర్

హైదరాబాద్, అక్టోబర్ 25 : 'ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి దమ్ముంటే రాష్ట్రంలో మంత్రుల ఫోన్లు.. మా ఫోన్లు ట్యాప్ చేయటం లేదని చెప్పాలి.. కెమెరాల ముందు ఓపెన్‌గా లైడిటెక్టర్ పరీక్షకు రావాలి' అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సవాల్ విసిరారు. రేవంత్‌కు దమ్మూ ధైర్యం ఉంటే తన సవాల్‌ను స్వీకరించి ఫోన్లు ట్యాప్ చేయటం లేదని చెప్పాలని డిమాండ్ చేశారు. సొంత పార్టీ ఎమ్మెల్యేలు, ప్రతిపక్ష నేతల ఫోన్‌లను కూడా రేవంత్‌రెడ్డి ట్యాప్ చేయిస్తున్నారని ఆరోపించారు. సీఎం స్థానంలో ఉండి రేవంత్‌రెడ్డి నీచమైన వ్యాఖ్యలు చేస్తున్నారని మండిపడ్డారు. ఏబీపీ న్యూస్ నిర్వహించిన సదరన్ సమ్మిట్‌లో పాల్గొన్న కేటీఆర్, పలు సంచలన వ్యాఖ్యలు చేశారు. కాంగ్రెస్ 100 రోజుల్లో ఆరు గ్యారెంటీలు అమలు చేస్తామని నమ్మబలికి 300 రోజులైనా ఒక్క హామీని కూడా అమలు చేయలేదని దుయ్యబట్టారు. రూ. 50 లక్షల నోట్ల కట్టలతో అడ్డంగా పట్టుబడిన రేవంత్‌రెడ్డిని

తరువాయి 2లో



## డీఏపై సీఎం హామీముచ్చటే..

- ఉద్యోగ ఉపాధ్యాయులకు నిరాశే..

హైదరాబాద్, అక్టోబర్ 25 : ప్రభుత్వం నుంచి డీఏ చెల్లింపు ప్రకటన వస్తుందని ఆశగా ఎదురుచూసిన ఉద్యోగులు, ఉపాధ్యాయులు,

తరువాయి 2లో

# మెట్రో రెండో దశకు మోక్షమెలా?

(మొదటి పేజీ తరువాయి)

హైదరాబాద్ మెట్రో రైల్ లిమిటెడ్ ఇటీవల డీపీఆర్‌ను వెల్లడించింది. దాదాపు రూ.24,237 కోట్ల అంచనాలతో డీపీఆర్‌ను రూపొందించారు. ఈ ప్రాజెక్టుకు కేంద్రం నుంచి ఆమోదం లభించాల్సి ఉంది. ఈ క్రమంలో కేంద్రం నుంచి లభించే ఆర్థిక సహాయం కోసం ప్రభుత్వం ఎదురు చూస్తోంది. కొద్ది నెలల్లో కేంద్రం బడ్జెట్‌ను ప్రవేశపెట్టనుంది. రెండోదశ ప్రాజెక్టుకు ఏ మేరకు నిధులు కేటాయించనుందనేది ప్రస్తుతం చర్చనీయాంశంగా మారింది.

**గడువులోగా పూర్తయ్యేనా?**

ప్రస్తుతం నాగోల్ నుంచి రాయదుర్గం, ఎల్‌బీనగర్ నుంచి మియాపూర్, జేబీఎస్ నుంచి ఎంజీబీఎస్ వరకు మూడు కారిడార్‌లలో మెట్రో రైళ్లు రాకపోకలు సాగిస్తున్న సంగతి తెలిసిందే. రెండో దశలో కొత్తగా మరో 5 మార్గాల్లో మెట్రో విస్తరించనున్నారు. మొదట ఎంజీబీఎస్ నుంచి చాంద్రాయణగుట్ట వరకు, అక్కడి నుంచి ఎయిర్‌పోర్టు వరకు పూర్తి చేయాలనేది లక్ష్యం. దశలవారీగా 2029 నాటికి అన్ని కారిడార్‌లలో మెట్రో నిర్మాణం చేపట్టాలని హైదరాబాద్ మెట్రో రైల్ లక్ష్యంగా పెట్టుకుంది. కానీ ఈ లక్ష్యానికి అనుగుణంగా నిధులు లభించడమే ప్రధానం. నిధుల సేకరణ కోసం అధికారులు కసరత్తు చేస్తున్నట్లు సమాచారం. ఈ ప్రాజెక్టు కోసం కేంద్రం 15 శాతం (రూ.3,635 కోట్లు), రాష్ట్ర ప్రభుత్వం 35 శాతం (రూ.9,210 కోట్లు) చొప్పున నిధులు కేటాయించాలి. మిగతా 50 శాతం నిధుల్లో 45 శాతం వరకు జాతీయ, అంతర్జాతీయ బ్యాంకుల నుంచి రుణాల రూపంలో సేకరించాలని ప్రతిపాదించారు. 5 శాతం పబ్లిక్ ప్రైవేట్ భాగస్వామ్యం (పీపీపీ) పద్ధతిలో నిధులు సేకరించనున్నారు. ఇప్పటికే మెట్రో రెండో దశతో పాటు మూసీ ప్రక్షాళన ప్రాజెక్టు కోసం జైకా వంటి సంస్థలతో అధికారులు సంప్రదింపులు ప్రారంభించారు. మరికొన్ని బ్యాంకుల నుంచి కూడా రుణాల సేకరణపై దృష్టి సారించినట్లు అధికారులు చెప్పారు. సకాలంలో బ్యాంకుల నుంచి రుణాలు, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నిధులు లభిస్తేనే గడువులోగా ప్రాజెక్టును పూర్తి చేయడం సాధ్యమవుతుందని ఒక అధికారి పేర్కొన్నారు. ఈ మేరకు ఇప్పుడు మెట్రో రెండో దశ నిధుల సేకరణే సవాల్‌గా మారింది. పెరిగిన రూట్ కిలోమీటర్లు.. రెండో దశ మెట్రో ప్రాజెక్టును మొదట 78 కిలోమీటర్‌ల వరకు నిర్మించేందుకు ప్రణాళికలను రూపొందించారు. కానీ.. రెండు, మూడు దఫాలుగా ప్రాజెక్టును వివిధ మార్గాల్లో పొడిగించారు. దీంతో ప్రస్తుతం ఇది 116.2 కిలోమీటర్‌లతో అతి పెద్ద ప్రాజెక్టుగా అవతరించింది. గతంలో మైలార్‌దేవ్‌పల్లి నుంచి పీ7 రోడ్డు మార్గంలో ఎయిర్‌పోర్టు వరకు ప్రతిపాదించిన రూట్‌ను తాజాగా మార్చారు. ఆరాంఘర్ నుంచి కొత్త హైకోర్టు మీదుగా మళ్లించారు. రాయదుర్గం నుంచి అమెరికన్ కాన్సులేట్ వరకు మొదట ప్రతిపాదించిన రూట్‌ను సైతం ఇప్పుడు కోకాపేట్ నియోపోలిస్ వరకు పొడిగించడంతో రెండో దశ రూట్ కిలోమీటర్‌లు పెరిగాయి. కొత్తగా ఎయిర్‌పోర్టు నుంచి ఫోర్త్‌సిటీ వరకు 40 కిలోమీటర్‌ల మార్గాన్ని కూడా ఈ రెండో దశలోనే ప్రతిపాదించారు. ఓల్డ్‌సిటీ రూట్‌లో మొదట ఎంజీబీఎస్ నుంచి ఫలక్‌నుమా వరకు ప్రతిపాదించగా.. దాన్ని చాంద్రాయణగుట్ట వరకు పొడిగించారు. ఇలా అన్ని వైపులా అదనంగా పొడిగించడంతో రెండో దశ పరిధి బాగా విస్తరించింది. శంషాబాద్ అంతర్జాతీయ విమానాశ్రయం నుంచి ప్రతిపాదిత ఫోర్త్ సిటీ వరకు 40 కిలోమీటర్‌ల పొడవు ఉంటుంది. ఈ కొత్త లైన్ కోసం రూ.8000 కోట్లు ఖర్చు కానున్నట్లు అంచనా. ఈ లైన్ మినహాయించి మిగతా లైన్‌లకు డీపీఆర్‌ను సిద్ధం చేశారు. రెండో దశ ప్రాజెక్ట్ నిర్మాణానికి రూ. 24,237 కోట్లు ఖర్చవుతుందని అంచనా. ఫోర్త్‌సిటీతో కలిపితే ఇది రూ.32,237 కోట్లకు పెరగనుంది. ప్రస్తుతం 5 రూట్‌లకే డీపీఆర్ పూర్తయిన దృష్ట్యా ఈ మార్గాల్లో మెట్రో రెండో దశ చేపట్టాల్సి ఉంది.

## అక్రమంగా అమెరికాలోకి.. గంటకు 10 మంది భారతీయుల పట్టివేత

అహ్మదాబాద్, అక్టోబర్ 25: భారత్‌ను వీడి అమెరికాలో స్థిరపడాలనే కలను నెరవేర్చుకునేందుకు కొందరు అక్రమ మార్గాలను ఎంచుకుంటున్నారు. ప్రమాదకర మార్గాల్లో ఎంతో మంది ప్రాణాలు కోల్పోతున్నారు. వేలాది మంది అరెస్టయి అక్కడి జైళ్లలో మగ్గుతున్నారు. ఇలాంటి వారిలో ప్రధాని నరేంద్ర మోదీ సొంత రాష్ట్రం గుజరాత్‌కు చెందిన వారే ఎక్కువగా ఉంటున్నారు. యూఎస్ కస్టమ్స్ అండ్ బోర్డర్ ప్రొటెక్షన్(యూఎస్‌సీబీపీ) డాటా ప్రకారం గత అమెరికా ఆర్థిక సంవత్సరం(అక్టోబర్ 1, 2023 నుంచి సెప్టెంబర్ 30, 2024) మధ్యకాలంలో అమెరికాలోకి అక్రమంగా ప్రవేశిస్తున్న 29 లక్షల మందిని భద్రతా సిబ్బంది పట్టుకున్నారు. వీరిలో 90,415 మంది భారతీయులు ఉన్నారు. అంటే దాదాపు గంటకు 10 మంది భారతీయులు అక్రమంగా అమెరికాకు వెళ్లేందుకు ప్రయత్నిస్తూ దొరికిపోతున్నారు. పట్టుబడ్డ భారతీయుల్లో గుజరాత్‌కు చెందిన వారే దాదాపు 50 శాతం మంది ఉన్నట్టు తెలుస్తున్నది.

**మెక్సికో, కెనడా నుంచి..**

అక్రమంగా అమెరికాలోకి వెళ్లేవారు మెక్సికో, కెనడా నుంచి ప్రవేశిస్తున్నారు. మెక్సికో నుంచి వెళ్లే దారిని డాంకీ రూట్ అంటారు. అయితే, మెక్సికోకు వెళ్లేముందు అక్రమ వలసదారులను కొన్నిరోజులు ఏజెంట్లు దుబాయ్ లేదా టర్కీలో ఉంచుతున్నారని, ఈ సమయంలోనే అమెరికా నిఘా వేసి వీరిని అడ్డుకుంటున్నట్టు తెలుస్తున్నది. దీంతో ఇప్పుడు ఎక్కువగా కెనడా నుంచి అమెరికాలోకి ప్రవేశిస్తున్నట్టు చెప్తున్నారు. చాలామంది కెనడాకు పర్యటక వీసాపై వెళ్లి అక్కడి నుంచి అమెరికా సరిహద్దు దాటుతున్నారని, ఇలాంటి వారు దొరికితే అమెరికా భద్రతా సంస్థలు మళ్లీ కెనడాలో వదులుతున్నట్టు చెప్తున్నారు. అయితే, ఇలా పట్టుబడే వారి కంటే గుట్టుగా సరిహద్దు దాటే వారి సంఖ్య ఎక్కువగా ఉంటుందని తెలుస్తున్నది.

## లడఖ్లో భారత్, చైనా బలగాలు వెనక్కి

(మొదటి పేజీ తరువాయి)

బలగాల ఉపసంహరణపై భారత్, చైనా మధ్య ఇటీవల కీలక ఒప్పందం జరిగింది. ఈ ఒప్పందం ప్రకారం.. డెమ్‌చోక్, డెప్సాంగ్ ప్రాంతాల్లో ఏర్పాటు చేసుకున్న మౌలిక సదుపాయాలను, టెంట్లను, తాత్కాలిక నిర్మాణాలను ఇరు దేశాలు తొలగిస్తున్నాయి. 2020 గల్వాన్ ఘర్షణలకు ముందు నాటి స్థానాల్లోకి వెళ్లనున్నాయి. ఇరు దేశాల సైనికులు 2020లో గస్తీ నిర్వహించిన పెట్రోలింగ్ పాయింట్ల వద్దకు ఇకపై మళ్లీ స్వేచ్ఛగా వెళ్లవచ్చు. బలగాల ఉపసంహరణ ప్రాసెస్ పూర్తయిన నాలుగైదు రోజుల్లో డెమ్‌చోక్, డెప్సాంగ్ ప్రాంతాల్లో పెట్రోలింగ్ పునరుద్ధరించనున్నట్లు సమాచారం. కాగా, 2020లో గల్వాన్ లో భారత్, చైనా సైనికుల మధ్య ఘర్షణ ఉద్రిక్తతలకు దారితీసింది. ఈ ఘర్షణలో తెలంగాణకు చెందిన కర్నల్ సంతోష్ బాబు సహా 20 మంది భారత సైనికులు వీరమరణం పొందారు. దాంతో ఇరుదేశాలు ఎల్ఏసీ వెంబడి భారీస్థాయిలో బలగాలను మోహరించాయి.

## చేతిపై ఆన్సర్లతో వచ్చిన మహిళా అభ్యర్థి.. గ్రూప్1లో కాపీయింగ్

(మొదటి పేజీ తరువాయి)



ఆ మె కొన్ని గణాంకాలను తన చేతిపై రాసుకొని వచ్చినప్పటికీ తనిఖీ సమయంలో సిబ్బంది గుర్తించలేదు. హాల్లోకి వెళ్లాక అభ్యర్థులకు ఆ న్సర్లు షీట్లు అందజేయగానే లక్ష్మి ఆన్సర్‌షీట్ వెనుక రఫ్‌షీట్‌లో రాయడం ప్రారంభించిం ది. ప్రశ్నపత్రం ఇవ్వకముందే ఆమె ఆన్సర్లు రాయడాన్ని గమనించిన ఇన్విజిలెటర్లు తని ఖీ చేయగా.. చేతిపై ఆన్సర్లు రాసుకొచ్చినట్లు గుర్తించి డీబార్ చేయించారు. అయితే ఈ ఘటనలో మరో వాదన వినిపిస్తున్నది. సద రు మహిళా అభ్యర్థి చీరకొంగులో చీటీ పెట్టుకొచ్చినట్లు సోషల్ మీడియాలో ప్రచారం జరుగుతున్నది. కాగా, గ్రూప్1 మెయిన్స్ పేపర్4 పరీక్షకు 67.4 శాతం అభ్యర్థులు హాజరయ్యారు. 31,383 మందికి 21,195 మంది రాసినట్టు టీజీపీఎస్సీ సెక్రటరీ నవీన్ నికోలస్ వెల్లడించారు.

**సీల్ లేకపోవడంపై అనుమానాలు : సతీశ్‌రెడ్డి**

గ్రూప్1 మెయిన్స్ ఎగ్జామ్‌పై అనుమానాలు తలెత్తుతున్నాయని బీఆర్ఎస్ నేత వై సతీశ్‌రెడ్డి 'ఎక్స్' వేదికగా ఆరోపించారు. ఈ మేరకు సీల్ ఉన్న, సీల్ లేని ప్రశ్నపత్రాలను పోస్టుచేశారు. సైనిక్‌పురి డిఫెన్స్‌కాలనీ భవన్స్ శ్రీరామకృష్ణ విద్యాలయం పరీక్ష కేంద్రంలో అభ్యర్థులకు ఇచ్చిన ప్రశ్నపత్రంపై సీల్ లేకపోవడంపై అభ్యంతరం వ్యక్తంచేశారు.

## రూ.30 వేల కోట్ల సమీకరణే లక్ష్యం.. రాష్ట్ర రహదారులన్నింటిపై టోల్?

(మొదటి పేజీ తరువాయి)

పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, పొన్నం ప్రభాకర్ సియోల్ పర్యటన నేపథ్యంలో శనివారానికి వాయిదా పడింది. ఈ సమావేశంలో కొత్త ఆర్వోఆర్ చట్టంపై చర్చించి ఆమోదించనున్నట్టు తెలుస్తున్నది. గ్రామ స్థాయి రెవెన్యూ వ్యవస్థ ఏర్పాటుకు సైతం ఆమోదం తెలుపనున్నట్టు రెవెన్యూ వర్గాలు తెలిపాయి. డ్యాం రిహాబిలిటేషన్ అండ్ ఇంప్రూవ్మెంట్ ప్రాజెక్టు (డ్రిప్) పథకం కింద నీటిపారుదల శాఖ ప్రపంచ బ్యాంకు నుంచి రూ.645 కోట్లు రుణం తీసుకునేందుకు క్యాబినెట్ అనుమతించనున్నట్టు సమాచారం. రూరల్ ఎలక్ట్రిఫికేషన్ కింద రూ.7వేల కోట్ల రుణ సేకరణకూ అనుమతించనున్నట్టు చెప్తున్నారు. మిల్లర్ల నుంచి సీఎంఆర్ కోసం బ్యాంక్ గ్యారంటీపైనా చర్చించే అవకాశం ఉన్నది. ఉద్యోగులకు 2 డీఏలు ఇచ్చే అంశంపై చర్చిస్తారని సచివాలయ వర్గాలు చెప్తున్నాయి. అయితే వచ్చే ఏడాది మార్చి తర్వాతే ఆర్థిక పరమైన అంశాలపై చర్చిద్దామని సీఎం రేవంత్ రెడ్డి గురువారం ఉద్యోగ సంఘాల నేతలకు స్పష్టం చేసినట్టు తెలిసింది. ఈ నేపథ్యంలో డీఏ మంజూరు కష్టమని చర్చించుకుంటున్నారు. హైడ్రా చట్టబద్ధత, మూసీ బాధితులకు పరిహారం వంటి అంశాలపై క్యాబినెట్‌లో చర్చించే అవకాశం ఉన్నది. రాష్ట్ర ఆర్థిక పరిస్థితిపై మంత్రి మండలి కూలంకషంగా చర్చించనున్నట్టు తెలుస్తున్నది. ఆర్థిక పరిస్థితి నానాటికి దిగజారుతుండటంతో ఆదాయం ఎలా పెంచుకోవాలి? ఏయే విభాగాల్లో పన్నులు పెంచాలో మంత్రులు చర్చిస్తారని సమాచారం. మొదట ఎక్సైజ్ శాఖలో ధరలు పెంచే అవకాశం ఉన్నదని, ఈ మేరకు నిర్ణయం తీసుకుంటారని చెప్తున్నారు. హైడ్రా, కొత్త రెవెన్యూ చట్టంపై ఆర్డినెన్స్ తీసుకొచ్చే బదులు వచ్చే నెలలో రెండుమూడు రోజులపాటు అసెంబ్లీ సమావేశాలు నిర్వహించాలని భావిస్తే.. తేదీలను ఖరారు చేసే అవకాశం ఉన్నది.

## లైడిటెక్టర్ టెస్ట్‌కు వచ్చే దమ్ముందా రేవంత్.. ఫోన్ ట్యాపింగ్‌పై కెమెరాల ముందు చర్చిద్దాం

(మొదటి పేజీ తరువాయి)

దొంగ అనకుంటే ఏమనాలని ప్రశ్నించారు. డబ్బుతో ఎమ్మెల్యేలను కొనుగోలు చేసి కొత్తగా ఏర్పడిన ప్రభుత్వాన్ని అస్థిర పరచాలని కుట్రచేస్తున్న క్రమంలో దొరకబట్టి రేవంత్ రెడ్డిపై ఆనాడు కేసు పెట్టాల్సి వచ్చిందని వివరించారు. ఓటమి కారణాలను విశ్లేషించుకున్నామని, బీఆర్ఎస్ తెలంగాణ ప్రజల ఇంటి పార్టీ అని, ప్రజల మనసులను గెలిచి తిరిగి అధికారంలోకి వస్తామని ఆశాభావం వ్యక్తంచేశారు.

ఫిరాయింపు సంస్కృతి తెచ్చిందే కాంగ్రెస్

దేశంలో పార్టీ ఫిరాయింపుల సంస్కృతికి ఆజ్యం పోసిందే కాంగ్రెస్ అని కేటీఆర్ మండిపడ్డారు. నెహ్రూ కాలం నుంచి కాంగ్రెస్ ఫిరాయింపులను ప్రోత్సహిస్తే మోదీ హయాం వచ్చే సరికి అది తీవ్రరూపం దాల్చిందని చెప్పారు. ప్రశ్నించే పార్టీలను మట్టుబెట్టడమే పనిగా కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం అనేక రాష్ట్రాల ప్రభుత్వాలను కూల్చిందని గుర్తుచేశారు. తాము అధికారంలో ఉన్నప్పుడు రేవంత్‌రెడ్డి ప్రభుత్వంలాగా ఫిరాయింపులను ప్రోత్సహించలేదని, రేవంత్‌రెడ్డి మాదిరిగా ఎమ్మెల్యేల ఇండ్లకు వెళ్లి కేసీఆర్ కండువా కప్పలేదని చెప్పారు. రాజ్యాంగ బద్ధంగా కాంగ్రెస్ శాసనసభాపక్షం బీఆర్ఎస్‌లో విలీనమైందని గుర్తుచేశారు. పార్టీ ఫిరాయింపులకు తాము వ్యతిరేకమని, కండువా మారితే సభ్యత్వం ఖతమేనని రాహుల్‌గాంధీ ఎన్నికల ముందు ప్రకటించారని, తెలంగాణలో ఇందుకు విరుద్ధంగా వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు.తమది ప్రేమ సమూహమని, ప్రేమ దుకాణమని చెప్తున్న రాహుల్‌గాంధీ తెలంగాణలో మాత్రం బుల్డోజర్‌రాజ్‌ను ప్రోత్సహిస్తున్నారని నిప్పులు చెరిగారు. కాంగ్రెస్ బుల్డోజర్ల నుంచి పేదలను కాపాడటంపై రాహుల్ దృష్టి పెట్టాలన్నారు.

**ఓటమి కారణాలను సమీక్షించుకున్నాం**

ఎన్నికల్లో ఓటమి కారణాలపై సమీక్షించుకున్నామని కేటీఆర్ తెలిపారు. ఎన్నికల్లో కాంగ్రెస్‌కు 64 సీట్లు, బీఆర్ఎస్‌కు 39 సీట్లు వచ్చినా, ఓట్లశాతంలో తేడా కేవలం 1.8శాతమేనని వివరించారు. 14 స్థానాల్లో తమ పార్టీ అభ్యర్థులు స్వల్పతేడాతో ఓడిపోయారని చెప్పారు. పదేండ్లు బీఆర్ఎస్ ప్రభుత్వం కేసీఆర్ నాయకత్వంలో అద్భుతాలు సృష్టించిందని వివరించారు. కొత్తగా ఏర్పడిన రాష్ట్రమే అయినా వ్యవసాయం, విద్యుత్తు, ఐటీ, గ్రీన్‌కవర్ ఇలా అనేక రంగాల్లో అత్యద్భుత ప్రగతిని సాధించి దేశంలోనే నంబర్ 1 రాష్ట్రంగా నిలిచిందని గుర్తుచేశారు. ప్రభుత్వ రంగంలో దేశంలోనే లక్షా 60వేల ఉద్యోగ నియమకాలు చేపట్టామని, ఆ విషయంపై ప్రచారం చేసుకోలేకపోయామని చెప్పారు. దేశంలో ఏ రాష్ట్రంలోనూ లేని విధంగా ఆ మాటకొస్తే కేంద్రప్రభుత్వం కన్నా ఉద్యోగులకు 73 శాతం జీతాలు పెంచినా ప్రచారం చేసుకోలేదని, ఇలా అనేక అంశాల్లో అద్భుతాలు సృష్టించినా ప్రచారం చేసుకోలేకపోయామని చెప్పారు. పదేండ్లు పాలించిన ప్రభుత్వంపై సహజంగా ఉండే వ్యతిరేకతే తమకూ ఎదురైందని, దీనికి తోడు సోషల్‌మీడియాలో అదేపనిగా విమర్శలు వెల్లువెత్తినా పనిచేస్తూ పోయామే తప్ప వెనుతిరిగి చూడలేదని తెలిపారు.

## కొత్త టీచర్లకు జీతాలెప్పుడో.. డోలాయమానంలో వేతనాల చెల్లింపు

(మొదటి పేజీ తరువాయి)

చేశారు. అపాయింట్‌మెంట్ ఆర్డర్ అందుకున్న కాలానికి జాయినింగ్ రిపోర్టు ఇచ్చే నాటికి వారం రోజుల వ్యవధి ఏర్పడింది. ఈ వ్యవధిలో కొత్త టీచర్లకు వేతనాలు ఇస్తే ఈ నెల 10వ తేదీ నుంచి రిలీవ్ అయ్యే మధ్యకాలానికి ఒకే పోస్టుకు ఇద్దరు టీచర్లకు వేతనాలు డ్రాచేయాల్సి ఉంటుంది. ఇక కొత్త టీచర్లకు ఈ నెల జీతాలు రావడం కష్టంగానే కనిపిస్తోంది. రెండు నెలల వేతనం డిసెంబర్ 1న అందే అవకాశాలున్నాయని ఉపాధ్యాయ సంఘాలు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నాయి. ప్రభుత్వం స్పష్టత ఇవ్వాలని టీఎస్ యూ టీఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు జంగయ్య కోరారు.

## డీఏపై సీఎం హామీ ఉత్తముచ్చటే..

(మొదటి పేజీ తరువాయి)

పెన్షనర్లకు నిరాశే మిగిలింది. శుక్రవారం సాయంత్రంలోగా శుభవార్త చెబుతామన్న సీఎం రేవంత్ రెడ్డి మాటలు నమ్మిన వాళ్లు హామీ ఉత్తదే కావడంతో నిట్టూర్చారు. గురువారం ఉద్యోగ, ఉపాధ్యాయ జేఏసీ నేతలతో రేవంత్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పెడింగ్ డీఏలను విడుదల చేయాలని జేఏసీ నేతలు కోరారు. శుక్రవారం సాయంత్రంలోగా డీఏలపై డిప్యూటీ సీఎం భట్టి విక్రమార ప్రకటన చేస్తారని రేవంత్ తెలిపారు. దీంతో కనీసం రెం డు డీఏలైనా విడుదల చేస్తారని అం తా భావించారు. ప్రభుత్వం నుంచి సానుకూల ప్రకటన వస్తుందన్న ఆశల్లో సంఘాల నేతలు తేలియాడారు. కానీ భట్టి విక్రమార ఢిల్లీ పర్యటనలో ఉన్నారు. డీఏలపై ప్రకటన వెలువడకపోవడంతో ఉద్యోగులు, ఉపాధ్యాయుల ఆశలు ఆవిరయ్యాయి. డిప్యూటీ సీఎం అందుబాటులో లేకపోవడం, శుభవార్త రాకపోవడంతో ఉద్యోగ సంఘాల నేతల్లో అసంతృప్తి నెలకొంది. సీఎం మాట కూడా ఉత్తముచ్చటే అయింది కదా అని అసంతృప్తి చెందుతున్నారు.

## భాష లోకల్.. ర్యాగ్‌తో గ్లోబల్

**క్షణాల్లోనే సాఫ్ట్‌వేర్ కోడింగ్స్ రాయగలిగే సామర్థ్యం**

**కాల్ సెంటర్లలో వందల మంది చేసే పని ఒక్క టూల్‌తోనే పూర్తి**

**అతి తక్కువ వనరులతో అద్భుతంగా పనిచేసే సాంకేతికత**

**'ర్యాగ్' టూల్స్ అభివృద్ధికి భారీగా కంపెనీల వ్యయం**

**సాఫ్ట్‌వేర్ రంగానికి ఇదో సరికొత్త సవాల్..**

**ఏఐతో పోటీ పడితేనే నిలదొక్కుకునే చాన్స్**

హైదరాబాద్: ఇప్పటి దాకా పోగేసింది రూ.లక్ష. దాన్ని రెట్టింపు చేయాలనుంది. మనసులోని ఈ మాటను 'చాట్ జీపీటీ'కి చెప్పడమే ఆలస్యం.. రూ.పది వేల నుంచి రూ.లక్ష వరకూ చేయగల బిజినెస్ ప్రోగ్రాం రెడీ చేసి పెడుతుంది. ఆదిలాబాద్‌లోని ఆదివాసీలు గోండు భాషలో మాట్లాడితే.. అమెరికాలో ట్రంప్ విని అవలీలగా అర్థం చేసుకునేలా మారిపోతుంది. అమెరికా, ఆఫ్రికా వాళ్లు ఏ భాషలో మాట్లాడినా.. మనకు తెలుగులోనే వినిపిస్తుంది. మనం తెలుగులో మాట్లాడుతుంటే.. వాళ్లకు అర్థమయ్యే భాషలో వారికి వినిపిస్తుంది. రోజురోజుకూ అభివృద్ధి చెందుతున్న కృత్రిమ మేధ (ఏఐ) సృష్టించిన, సృష్టించబోతున్న ఇలాంటి అద్భుతాలు ఎన్నో. ఏఐ సృష్టించే కొత్త భాషతో మారుమూల ప్రాంతాల్లోని వారి మనోగతంతో సహా విశ్లేషించే టెక్నికల్ టూల్‌ను చూడబోతున్నాం. ప్రపంచ దేశాలన్నీ పోటీపడుతున్న ఆ టూల్.. 'రిట్రైవల్ అగ్మెంటెడ్ జనరేషన్ (ర్యాగ్)'.

**'ర్యాగ్' కోసం భారీ పెట్టుబడులు**

చాట్ జీపీటీ వచ్చిన తర్వాత కృత్రిమ మేధ టూల్స్‌పై అంతర్జాతీయ సంస్థలు అత్యంత ఆసక్తి చూపుతున్నాయి. ఐడీసీ పరిశోధన సంస్థ అంచనా ప్రకారం.. 2028 నాటికి రూ.50లక్షల కోట్లకుపైనే (632 బిలియన్ డాలర్లు) ఖర్చుపెట్టనున్నాయి. మన భారతీయ సాఫ్ట్‌వేర్ కంపెనీలు దాదాపు రూ.20 వేల కోట్లకుపైనే ఏఐ టూల్స్ కోసం వెచ్చిస్తున్నాయి. తక్కువ వనరులతో అత్యంత అద్భుతంగా పనిచేసే సామర్థ్యం ర్యాగ్ టూల్స్‌కు ఉంటుందని టెక్ నిపుణులు చెప్తున్నారు.

**ఏంటీ దీని ప్రత్యేకత?**

మన దేశంలోని మారుమూల పల్లెలో మాట్లాడే స్థానిక భాషను అమెరికా అధ్యక్షుడు కూడా అర్థం చేసుకునేలా చేయగల సత్తా ర్యాగ్ టూల్స్‌కు ఉంటుంది. కొన్ని వేల భాషలను, కోట్ల కొద్దీ పదాలను అత్యంత వేగంగా విశ్లే□□ంచగలవు. కృత్రిమ మేధలోని డీప్ లెర్నింగ్ సాంకేతికతను ఎన్నో రెట్లు అభివృద్ధి చేసి ఈ టూల్స్‌ను రూపొందించినట్టు నిపుణులు చెప్తున్నారు.

ఉదాహరణకు కొన్ని పోలికలతో వధువు కావాలని జీపీటీలో సెర్చ్ చేస్తే.. ప్రపంచవ్యాప్తంగా సరిపోయే వ్యక్తులు, వారి అలవాట్లు, వారి హావభావాలతో చిత్రాలను అందిస్తుంది. సీ, సీ ప్లస్ ప్లస్, డెవాబ్స్ వంటి అనేక కంప్యూటర్ కోడింగ్ భాషలున్నాయి. ర్యాగ్ టూల్స్ క్షణాల్లోనే ఆ భాషల్లో కోడింగ్స్ రాయగలవు. కాల్ సెంటర్లలో కొన్ని వేల మంది చేసే పనిని ఒక్క ర్యాగ్ టూల్‌తో సాధించవచ్చు. కంపెనీల ఆడిట్ రిపోర్టులు, అంతర్గత వ్యవహారాలు, అంతర్జాతీయ వ్యాపార లింకులు వంటి పనులెన్నో ర్యాగ్‌తో ఇట్టే ముగించే వీలుంది.

**ఉపాధికి దెబ్బపడుతుందా?**

సాఫ్ట్‌వేర్ రంగంలో పనిచేస్తున్న వారికి 'ర్యాగ్' టూల్స్‌తో చాలెంజ్ అనే చెప్పాలని నిపుణులు అంటున్నారు. కాల్ సెంటర్ ఉద్యోగాల నుంచి కోడింగ్ చేసే సాఫ్ట్‌వేర్ ఇంజనీర్ల దాకా ఉపాధి తగ్గుతుందని.. కార్యాలయాల్లో పనిచేసే పద్ధతులు మారిపోతాయని చెప్తున్నారు. ఎక్కడో ఉండి మరెక్కడో కంపెనీని నడిపే సాంకేతికత అందుబాటులోకి వస్తుందని వివరిస్తున్నారు.

**పోటీ పడితేనే అవకాశాలు..**

మన దేశంలో ఏటా 24 లక్షల మంది టెక్ గ్రాడ్యుయేట్లు మార్కెట్లోకి వస్తున్నారు. వారిలో కేవలం 8 శాతం మందికే తగిన స్కిల్స్ ఉంటున్నాయని పరిశ్రమవర్గాలు చెప్తున్నాయి. ఇక ముందు ర్యాగ్‌తో పోటీ పడి, అంతకన్నా మెరుగైన ఆలోచనతో పనిచేసే వారికే ఉపాధి అవకాశాలు మెరుగ్గా ఉంటాయని స్పష్టం చేస్తున్నాయి. ఏఐతో పోటీపడే తెలివితేటలు ఉంటే తప్ప, కొత్తగా, భిన్నంగా ఆవిష్కరించే సత్తా ఉంటే తప్ప నిలదొక్కుకోవడం కష్టమేనని పేర్కొంటున్నాయి.

**ఏఐతో పోటీ పడితేనే రాణించగలం**

చాట్ జీపీటీ సహా ఏఐ ప్రయోగాలు ముందుకెళ్తున్న నేపథ్యంలో 'ర్యాగ్' సాంకేతికత మరింత ప్రాధాన్యత సంతరించుకుంటోంది. డీప్ లెర్నింగ్‌లో భాగంగా దీనిపై విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్నాం. అయితే ప్రపంచవ్యాప్తంగా వస్తున్న మార్పులను మరింత లోతుగా అధ్యయనం చేయాలి. ఇక మీదట ఏఐతో పోటీపడి, క్రియేటివిటీని రుజువు చేసుకుంటేనే సాఫ్ట్‌వేర్ రంగంలో రాణిస్తారనే విషయాన్ని గుర్తుపెట్టుకోవాలి. డాక్టర్ కేపీ సుప్రీతి, కంప్యూటర్ సైన్స్ విభాగాధిపతి, జేఎన్టీయూహెచ్

'ర్యాగ్' కోసం భారీ పెట్టుబడులు



## ఎఐఎంఎంఎస్ విద్యార్థులకు అండగా ఉంటాం

**రాష్ట్ర యువజన కాంగ్రెస్ నాయకుడు జిట్టా సునీల్ యాదవ్**

కూకట్ పల్లి , (ప్రజాస్ఫూర్తి) : ఎఐఎంఎంఎస్ (అమ్రిత ఇనిస్టిట్యూట్ ఆఫ్ మేనేజ్మెంట్ అండ్ మెడికల్ సైన్సెస్) కళశాల విద్యార్థులకు అండగా ఉంటామని రాష్ట్ర యువజన కాంగ్రెస్ నాయకుడు జిట్టా సునీల్ యాదవ్ అన్నారు. ఎఐఎంఎంఎస్ (అమ్రిత ఇనిస్టిట్యూట్ ఆఫ్ మేనేజ్మెంట్ అండ్ మెడికల్ సైన్సెస్) కళశాల ఓకేషనల్ కోర్సు లో భాగంగా పారామెడికల్ విభాగంలో విద్యార్థులు చేరారు. ఒక్కో విద్యార్థి నుంచి రూ.50 వేల నుండి లక్ష రూపాయల వరకు యాజమాన్యం విద్యార్థుల వద్ద నుండి తీసుకుందని, విద్యార్థులు తీసుకున్న కోర్స్ తెలంగాణ , ఆంధ్రప్రదేశ్ లో వర్తించదని తెలుసుకోని విద్యార్థులు శుక్రవారం ఆందోళన చేపట్టారు. దీంతో వీరికి మద్దతుగా సునీల్ యాదవ్ పాల్గొని కూకట్ పల్లి పోలీస్ స్టేషన్ లో యాజమాన్యం పై కేసు నమోదు చేయించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు సర్టిఫికెట్లు ఇవ్వాలని యాజమాన్యాన్ని డిమాండ్ చేశారు. విద్యార్థులకు సర్టిఫికెట్ ఇపిస్తామని భరోసా ఇచ్చారు. విద్యార్థుల కు తమ పూర్తి మద్దతు ఎప్పుడు ఉంటుంది అని జిట్టా సునీల్ కుమార్ యాదవ్ తెలిపారు.

## నేడు రక్తదాన శిబిరం


ప్రజాస్ఫూర్తి, ముస్తాబాద్: పోలీసు అమరవీరుల సంస్మరణ వారోత్సవాల్లో భాగంగా రాజన్న సిరిసిల్ల జిల్లా పోలీసు శాఖ ఆధ్వర్యంలో శనివారం రక్తదానం కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ తెలిపారు. ముస్తాబాద్ మండల పరిధిలో రక్తదాతలు స్థానిక పోలీస్ స్టేషన్‌లో కానిస్టేబుల్ రాజశేఖర్ ను సంప్రదించి పేర్లు ఇవ్వాలని కోరారు.

## ఘనంగా పరమేశ్వర్ రెడ్డి జన్మదిన వేడుకలు




ప్రజాస్ఫూర్తి, కాప్రా: ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి మందుముల పరమేశ్వర్ రెడ్డి జన్మదినోత్సవం సందర్భంగా వారి నివాసంలో ఘనంగా జరిగాయి. ఈ వేడుకలకు పలువురు నాయకులు, అభిమానులు, నాయకులు పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాప్రా డివిజన్ కార్పొరేటర్ స్వర్ణరాజ్ శివమణి, డివిజన్ అధ్యక్షులు కొబ్బనూరి నాగశేషు , మేడ్చల్ జిల్లా మార్కెట్ కమిటీ వైస్ ఛైర్మెన్ విఠల్ నాయక్ , డైరెక్టర్ పూర్ణ యాదవ్ , కాప్రా డివిజన్ నాయకులు పవన్ కుమార్ , నాగరాజు , శ్రీకాంత్ గౌడ్ , మల్లారెడ్డి , జి సత్యనారాయణ , టి శ్రీహరి , జి హరి , రాకేష్ యాదవ్, బాబూరావ్ , సంతోష్ , సతీష్ యాదవ్ , సంతోష్ చారి , సోమ్ నాథ్ తదితరులు పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు.

## యాదాద్రీశుడి సేవలో మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి సతీమణి సబిత




యాదగిరిగుట్ట , (ప్రజాస్ఫూర్తి) : రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖామంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి సతీమణి కోమటిరెడ్డి సబితారెడ్డి శుక్రవారం యాదగిరిగుట్ట లక్ష్మీనరసింహస్వామిని దర్శించుకున్నారు. కుటుంబసభ్యులతో స్వామి వారిని దర్శించుకునేందుకు ఆలయానికి వచ్చిన కోమటిరెడ్డి సబితారెడ్డి.. ప్రధాన ఆలయంలోని శ్రీ లక్ష్మీనరసింహ స్వామివారిని, అమ్మవార్లను దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఆలయ అర్చకులు వేదాశీర్వచనం అందించగా.. ఆలయ ఈఓ భాస్కర్ రావు స్వామివారి చిత్రపటాన్ని, ప్రసాదాలను అందించారు.

# చిన్న పత్రికలకు అండగా ఉంటాం

* **అక్రిడిటేషన్ కార్డులు పెంచేందుకు కృషి**
* **టియూడబ్ల్యూజే రాష్ట్ర అధ్యక్షుడు విరహత్ అలీ**



హైదరాబాద్ , (ప్రజాస్ఫూర్తి) : చిన్న పత్రికలకు అన్ని విధాలుగా అండగా ఉంటామని టియూడబ్ల్యూజే రాష్ట్ర అధ్యక్షుడు విరహత్ అలీ అన్నారు. శుక్రవారం యూనియన్ కార్యాలయంలో చిన్న పత్రికల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ తెలంగాణ స్మాల్ అండ్ మీడియం న్యూస్ పేపర్స్ అండ్ మ్యాగజైన్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చిన్న పత్రికలకు అక్రిడిటేశన్ కార్డులు, అఫ్ గ్రేడ్ విషయంలో ఎదుర్కొంటున్న పలు అంశాలను దృష్టికి తేగా ఆయా సమస్యల పరిష్కారానికి మీడియా అకాడమీ చైర్మన్, అక్రిడిటేశన్ మార్గనిర్దేశకాల ప్రత్యేక కమిటి చైర్మన్ కే.శ్రీనివాస్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేందుకు కృషి చేస్తామన్నారు.2018 నుంచి అఫ్ గ్రేడ్ పెండింగ్ ఉన్న విషయంతో పాటు అక్రిడిటేశన్ కార్డులను పెంచేందుకు కృషి చేస్తామన్నారు. అదేవిధంగా ఇళ్ళ స్థలాలు, హెల్త్ కార్డుల విషయంలోనూ చిన్న పత్రికలకు సముచిత స్థానం ఉంటుందన్నారు. టియూడబ్ల్యూజే ఐజేయూకు అనుబంధంగా ఉన్న తెలంగాణ స్మాల్ అండ్ మీడియం న్యూస్ పేపర్స్ అండ్ మ్యాగజైన్స్ అసోసియేషన్ కు ఆయా జిల్లాల్లోని మీడియా అక్రిడిటేశన్ కమిటీల్లోనూ సభ్యులుగా ఉంటారన్నారు. పదేళ్లుగా చిన్న పత్రికలు ఎదుర్కొంటున్న ఆయా సమస్యల పట్ల తమకు అవగాహన ఉందని, పరిష్కరించేందుకు కృషి చేస్తామన్నారు.ఈ సందర్భంగా నల్గొండ జిల్లా చిన్న పత్రికల సంఘం నేతలను అభినందించారు. ఐక్యంగా ఉండి సమస్యలను పరిష్కరించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ స్మాల్ అండ్ మీడియం న్యూస్ పేపర్స్ అండ్ మ్యాగజైన్స్ అసోసియేషన్ అధ్యక్షులు యూసుఫ్ బాబు, ప్రధాన కార్యదర్శి యాతాకుల అశోక్, ఐజేయూ జాతీయ కౌన్సిల్ సభ్యులు దాస్ మాతంగి,యూనియన్ నాయకులు బొమ్మపాల వెంకటయ్య, షేక్ అహ్మద్ అలీ, కొమర్రాజు శ్రీనివాసులు, మక్సుద్ అహ్మద్, కోటగిరి చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## ఈసీ నగర్లో వీధి కుక్కల స్వైర విహారం

* **ధరణి తెలుగు దినపత్రిక ఎడిటర్ జి రోజారాణి పై వీధి కుక్కలు దాడి**
* **భయభ్రాంతుల్లో పెద్దలు చిన్నారులు**





ప్రజాస్ఫూర్తి, కాప్రా: ఈ మధ్య కాలంలో వీధి కుక్కలు విపరీతంగా చిన్నపిల్లలు, పెద్దవారు అని తేడాలేకుండా అందరిపై దాడులు చేస్తున్నాయి. చర్లపల్లి ఈసీ నగర్ లో నివాసముంటున్న ధరణి తెలుగు దినపత్రిక ఎడిటర్ జి రోజా రాణి పై వీధి కుక్కలు దాడి చేసి గాయపరిచాయి. తన ఇంటి కాంపౌండ్ లో పనిచేసుకుంటున్న రోజా రాణి పై ఇంటి లోపలికి చొరబడి మరి దాడి చేయడం దారుణమని కాలనీ వాసులందరూ ఖండిస్తున్నారు. రోజా రాణి శరీరంపై దాదాపు 17 చోట్ల వీధి కుక్క ఇష్టానుసారంగా రక్తం కారేలా కరిచి గాయాలు చేసింది. ఆమెను వెంటనే ఆసుపత్రికి తీసుకువెళ్లి వైద్యం అందించడం వలన ప్రమాదం నుంచి బయటపడ్డారు. ఆమెకు వైద్యం చేసిన డాక్టర్ అనురాధ మాట్లాడుతూ ఈ సమయంలోనే వీధి కుక్కలకు రెబీస్ వ్యాధి సోకే ప్రమాదం ఉందని. ఆ పిచ్చితనంలో అవి ఏం చేస్తున్నాయో వాటికి తెలియదని అందుకే కనిపించిన ప్రతి ఒక్కరిని కరిచి గాయం చేస్తాయని తెలిపారు. కావున వెంటనే మున్సిపల్ అధికారులు వీధి కుక్కలను పట్టి ప్రజల ప్రాణాలను కాపాడాలని కాలనీ వాసులు కోరారు. ఈ సందర్భంగా తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ యూనియన్ రాష్ట్ర కోశాధికారి మోతే వెంకటరెడ్డి, తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ జిల్లా కోశాధికారి బెల్దీ అశోక్, కాప్రా ప్రెస్ క్లబ్ అధ్యక్షులు వి శ్రీనివాస్, నాయకులు వెంకట్ , ఆర్ నర్సింగ్, అక్బర్, శనిగరం అశోక్, టి డబ్ల్యూ జె ఎఫ్ నాయకులు పటేల్ నరసింహ, సీనియర్ జర్నలిస్టులు కీర్తి శ్రీనివాస్, ప్రభాకర్ రెడ్డి, డి కిరణ్ కుమార్ రావు, డి శ్రీనివాస్, రామచంద్ర మూర్తి టి డబ్ల్యూజెఎఫ్ రాష్ట్ర నాయకులు తదితరులు పరామర్శించి మనోధైర్యం అందించారు

## ఊర చెరువు అలుగు నీరు వెళ్లే విధంగా డ్రైన్ నిర్మించాలని మున్సిపల్ చైర్మన్ కు వినతి



చౌటుప్పల్, ప్రజాస్ఫూర్తి: చౌటుప్పల్ ఊర చెరువు అలుగు నీరు వెళ్లే విధంగా నిర్మిస్తున్న చిన్న డ్రైన్ ను నిలుపు చేసి, పెద్ద డ్రైన్ నిర్మించాలని కోరుతూ 11వ వార్డు కౌన్సిలర్ పోలోజు శ్రీధర్ బాబు చౌటుప్పల్ మున్సిపల్ చైర్మన్ వెన్ రెడ్డి రాజుకు శుక్రవారం వినతిపత్రం అందజేశారు. చౌటుప్పల్ మున్సిపాలిటీ పరిధిలో ఉన్న ఊర చెరువు నిండి అలుగుపారిన సమయంలో అలుగు నీరు చౌటుప్పల్ జాతీయ రహదారి కి ఉత్తర దిశగా ఉన్న సర్వీస్ రోడ్డు నుంచి వెళ్తుందని పేర్కొన్నారు. గతంలో చెరువు నిండిన సందర్భాల్లో ఆ నీరు మొత్తం గ్రామంలోని 12,13, 14, 19వార్డులలో చేరి, ప్రజల ఇళ్ళలోకి నీరు చేరి తీవ్ర ఇబ్బందులకు గురయ్యారని పేర్కొన్నారు. వ్యాపార సముదాయాలు, వ్యాపార స్థలాల్లో నీరు చేరడంతో వ్యాపారస్తులు లక్షల రూపాయల సరుకును నష్ట పోయిన విషయం తెలిసిందేనని పేర్కొన్నారు. ప్రస్తుతం ఎన్ హెచ్ ఎ ఐ జాతీయ రహదారిపై ఫ్లైఓవర్ బ్రిడ్జి ఏర్పాటు చేయుచున్నారు. రహదారికి ఇరువైపులా ఫ్లై ఓవర్ బ్రిడ్డి ఏర్పాటు చేస్తున్నారని, జాతీయ రహదారికి ఉత్తర వైపున నిర్మాణం చేస్తున్న జైన్ నుంచి మాత్రమే ఊర చెరువుకి సంబంధించిన అలుగు నీరు పోవడానికి ఒకే ఒక మార్గం ఉందన్నారు. కానీ ఇప్పుడు నిర్మిస్తున్న ట్రైన్ చాలా చిన్నగా, రోడ్డు వర్షపు నీరు పోవడానికి మాత్రమే నిర్మాణం చేస్తున్నారన్నారు. తద్వారా చెరువు నిండిన సందర్భంలో అలుగు నీరు తిరిగి జనావాసంలోకి వెళ్లి మళ్లీ జనాలు నష్టపోయే ప్రమాదం ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇట్టి విషయాన్ని ఎన్ హెచ్ ఎ ఐ నిర్మాణం చేస్తున్న ఉత్తర వైపు డ్రైనేజీని 4మీటర్లు వెడల్పు, 2 మీటర్ల లోతుగా నిర్మాణం చేసే విధంగా, ప్రస్తుతం చేస్తున్న చిన్న మోరి నిర్మాణాన్ని నిలుపుదల చేసే విధంగా కౌన్సిల్ సమావేశంలో లేవనెత్తి, కౌన్సిల్ దృష్టికి తీసుకెళ్లానన్నారు. కౌన్సిల్ సమావేశంలో ఈ సమస్యపై సభ్యులు సానుకూలంగా స్పందించడంతో, కౌన్సిల్ ఏకగ్రీవ తీర్మానం చేసిందన్నారు.

## చర్లపల్లి లో ఇందిరమ్మ కమిటీల సమావేశం



ప్రజాస్ఫూర్తి, కాప్రా : శ్రీకృష్ణ కన్వెన్షన్ లో కార్పొరేటర్ బొంతు శ్రీదేవి యాదవ్ ఆధ్వర్యంలో ఇందిరమ్మ కమిటీల సమావేశం నిర్వహించారు. సమావేశం అనంతరం అభిమానులు, నాయకులు, కాంగ్రెస్ కుటుంబ సభ్యులు, సీనియర్ నాయకులు, మహిళా నాయకురాల ఆధ్వర్యంలో మందుమూల పరమేశ్వర్ రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం ఆయన చేత కేక్ కట్ చేయించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు సీతారాం రెడ్డి మేడ్చల్ ఏఎంసి డైరెక్టర్ నాగిళ్ల బాల్ రెడ్డి డివిజన్ అధ్యక్షులు సింగిరెడ్డి వెంకట్రెడ్డి డివిజన్ జనరల్ సెక్రెటరీ ప్రభు గౌడ్ ,ప్రభాకర్ రెడ్డి, ఆనంద్ రాజు గౌడ్, సత్తిరెడ్డి ,రాజు గౌడ్, సత్తమ్మ ,రామారెడ్డి,నీరజ ,ముస్తాక్, సర్ఫరోష్ ,పాండుముదిరాజ,పెద్దపల్లిశ్రీను ,వెంకట్ గౌడ్, యాదగిరి, బాల నరసింహ ,బిక్షపతి, ముత్యాలు, నజీర్ ,శ్యాంప్రసాద్, శ్రీనివాస్, సత్తయ్య ,హీరోలాల్ నాయక్ ,సుజిత్ రెడ్డి ,క్రాంతి ,శ్రీనివాస్ ,భాను, తన్వీర్, భాష ,ప్రకాష్ ,చరణ్ ,వెంకట్ రెడ్డి, వెంకటేష్ ,లక్ష్మయ్య ,బిక్షపతి,వరలక్ష్మి ,మున్ని ,అరుణ ,సంధ్య ,గిరిజ, శిరీష, నరసింహ ,శంకర్, క్రాంతి, ఎన్ ఎస్ యు ఐ , బుడిగవెంకట గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## గ్రూప్ – 1 పరీక్ష కేంద్రాన్ని తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్



మేడ్చల్ ప్రతినిధి, (ప్రజాస్ఫూర్తి) : గ్రూప్ - 1 పరీక్ష నిర్వహాణ లో భాగంగా దుండిగల్ లోని మర్రి లక్ష్మారెడ్డి ఇంజనీరింగ్ కాలేజీలో జరుగుతున్న గ్రూప్ - 1 పరీక్ష ను శుక్రవారం మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టరు గౌతం తనిఖీ చేసారు. పరీక్ష గదులలో తిరిగి పరీక్షల నిర్వహాణను పరిశీలించారు. ఈ సందర్భంగా పరీక్ష ప్రశాంతంగా నిర్వహించాలని, సిసి కెమెరాలు పని చేస్తున్నాయా అని సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ పర్యటనలో దుండిగల్ తహసిల్దార్ మతిన్ సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## రాజేష్ ను అభినందించిన రాష్ట్ర గవర్నర్ శ్రీ జిష్ణు దేవ్ వర్మ



ప్రజా స్ఫూర్తి,భద్రాద్రి కొత్తగూడెం: తెలంగాణ రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ రాజేష్ ను అభినందించారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పర్యటనలో భాగంగా కలెక్టరేట్ కు విచ్చేసిన గవర్నర్ ను కలిసిన రాజేష్ తాను ఆర్ట్ వేసిన చిత్రపటాన్ని గవర్నర్ కు బహుకరించారు. చిత్రపటాన్ని చూసిన గవర్నర్ చిత్రపటం బాగుందని, చాలా బాగా ఆర్ట్ వేసావని రాజేష్ ను అభినందించారు. చక్కని ఆర్ట్ వేసి గవర్నర్ కి బహుకరించడం అభినందనీయం అని జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ అన్నారు. కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ విద్యా చందన, డీపీఆర్వో హుస్సేన్, జిల్లా అధికారులు, కవులు కళాకారులు పాల్గొన్నారు.

## ముస్తాబాద్ పోలీస్ స్టేషన్‌లో ఓపెన్ హౌస్



ప్రజాస్ఫూర్తి, ముస్తాబాద్: పోలీస్ అమరవీరుల వారోత్సవాల్లో భాగంగా ముస్తాబాద్ పోలీస్ స్టేషన్లో విద్యార్థులకు శుక్రవారం ఓపెన్ హౌస్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ముస్తాబాద్ ఎస్ఐ గణేష్ విద్యార్థులకు పోలీస్ శాఖలో అమలు అవుతున్న ఆధునాథ సాంకేతిక పరిజ్ఞానం గురించి, రిసెప్షన్ విధులు, ఫింగర్ ప్రింట్ , బ్లూ కోల్ట్, డయల్ 100, షీ టీం, భరోసా సెంటర్, గంజాయి కిట్ పని తీరు, పోలీస్ శాఖలో ఉపయోగిసస్తున్న ఆయుధాలు, పోలీస్ రికార్డ్స్, పోలీస్ స్టేషన్ పని తీరుపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ స్టేషన్ సిబ్బంది, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఒక్క రూపాయి మంజూరీ లేదు, తట్టెడు మట్టి తీయలేదు

* **మూడు నెలల్లో రాజపేటకు సాగు నీరందించాలి**
* **బిఆర్ఎస్ కలుగు,పారా పట్టి రాజపేటకు సాగునీరు తెస్తాం**
* **బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు సట్టు తిరుమలేశ..**



రాజపేట, (ప్రజాస్ఫూర్తి) : కాలేశ్వరం జలాలు కాల్వల ద్వారా రాజపేట మండల సమీపానికి తెచ్చిన ఘనత మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ దేనిని ఇప్పటివరకు కూడా ఒక రూపాయి కూడా మంజూరి చేయని, తట్టెడు మట్టి కూడా తీయని కాంగ్రెస్ ప్రభుత్వం తామే ఇదంతా చేశామని గొప్పలు చెప్పుకోవడం సిగ్గుచేటని, ప్రజలు రైతులు గమనిస్తున్నారని రాజపేట మండల టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు సట్టు తిరుమలేష్ విమర్శించారు. శుక్రవారం రాజపేట మండలం టిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో వివిధ గ్రామాల పార్టీ నాయకులు ప్రతినిధులు కార్యకర్తలు, అభిమానులు అధిక సంఖ్యలో తరలివచ్చి కాలేశ్వరం కాల్వ 15వ, ప్యాకేజీ పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా గత బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో జరిగిన కాల్వపనులను కాలినడకన వెళ్లి చూశారు. అనంతరం టిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు సట్టు తిరుమలేష్ మాట్లాడుతూ కాలేశ్వరం జలాలు రాజపేట మండలం వరకు మాజీ ప్రభుత్వ విప్ గొంగిడి సునీత మహేందర్రెడ్డి ఆధ్వర్యంలో తీసుకొచ్చిన మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ అపర భగీరథుడని కొనియాడారు. ఇప్పటికే భూములు కోల్పోయిన రైతులకు పరిహారం కూడా అందిందని, కాల్వ పనులు కొంత మేరకు పూర్తయ్యాయని మిగతా పనులు మూడు నెలల్లో పూర్తి చేస్తానని చెప్పిన ప్రస్తుత ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య మాట నిలబెట్టుకోవాలని లేనిపక్షంలో రైతు ఉద్యమాలు తప్పవని హెచ్చరించారు. మూడు నెలల్లో పనులు పూర్తి కాకపోతే బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో గొంగిడి సునీత మహేందర్ రెడ్డి నాయకత్వంలో పలుగు,పార పట్టి కాల్వ పనులను పూర్తి చేస్తామని ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ ప్రతినిధులు నాయకులు అభిమానులు కార్యకర్తలు పాల్గొంటారని అన్నారు. అభివృద్ధి పనులు చేయలేని కాంగ్రెస్ పార్టీ తప్పుడు ప్రచారాలు చేస్తూ పది నెలల కాలాన్ని వృధా చేసిందని తిరుమలేష్ ఆరోపించారు. ఈ కార్యక్రమంలో రాజపేట మండల టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు షర్టు తిరుమలేష్, మదర్ డైరీ మాజీ డైరెక్టర్ చింతలపూరి వెంకట్ రామ్ రెడ్డి, తాజా మాజీ ఎంపీపీ గోపగాని బాలమణి యాదగిరి గౌడ్, తాజా మాజీ జెడ్పిటిసి సభ్యులు చామకూర గోపాల్ గౌడ్ , మాజీ ప్రజా ప్రతినిధుల ఫోరం జిల్లా అధ్యక్షులు బొంగోని ఉప్పలయ్య గౌడ్, రాష్ట్ర సర్పంచుల ఫోరం ఉపాధ్యక్షులు గుంటి మధుసూదన్ రెడ్డి, రాజపేట పట్టణ టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు బెడిద వీరేశం, ఎస్సీ సెల్ జిల్లా నాయకులు ఎర్ర గోకుల జస్వంత్, పిఎసిఎస్ వైస్ చైర్మన్ కాకల్ల ఉపేందర్,సామల రమేష్, బిళ్ళకుదురు రాజు, మాజీ సర్పంచి గిరిరాజు వెంకటయ్య,రామిండ్ల నరేందర్, గుంటి కృష్ణ, వెంకటేష్, బూర్గు నర్సిరెడ్డి, కిషన్, కనకయ్య, వరిమడ్ల బాలకృష్ణ,వెంకటేశ్వర్ రెడ్డి, నరేష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా కాల్వ వద్ద కాంగ్రెస్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. మొదటగా మదనదుర్గమ్మ వద్ద ప్రత్యేక పూజలు చేశారు.



## మసాయిపేట గ్రామం లో ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం

యాదాద్రి భువనగిరి , (ప్రజాస్ఫూర్తి) : యాదగిరిగుట్ట మండలం లోని మసాయి పేట గ్రామం లో పిఎసిఎస్ ఆధ్వర్యంలో దొడ్డు ధాన్యం కొనుగోలు కేంద్రం , ఐకెపి ఆధ్వర్యంలో సన్న ధాన్యం కొనుగోలు కేంద్రం ,మైలార్ గూడెం గ్రామం లో పిఎసిఎస్ ఆధ్వర్యంలో , వంగపల్లి గ్రామంలో ఐకెపి ఆధ్వర్యంలో సన్న ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆలేరు వ్యవసాయ మార్కెట్ కమిటీ ఛైర్పర్సన్ ఐనాల చైతన్య మహేందర్ రెడ్డి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఆలేరు వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ పచ్చిమట్ల మదర్ గౌడ్, పిఎసిఎస్ చైర్మన్ ఇమ్మడిరామ్ రెడ్డి,మాజీ ఎంపీపీ చీర శ్రీశైలం,యాదగిరిగుట్ట కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కానుగు బాలరాజు, మార్కెట్ కమిటీ డైరెక్టర్ నజీరుద్దీన్,మాసాయిపేట కాంగ్రెస్ నాయకులు కళ్లెం జాంగిర్,వ్యవసాయ శాఖ అధికారులు,డైరెక్టర్లు ఐకెపి సభ్యులు మహిళలు వివిధ గ్రామాల రైతులు తదితరులు పాల్గొన్నారు

## దళారులను నమ్మి మోసపోవద్దు

**- చింతల దామోదర్ రెడ్డి**



చౌటుప్పల్, ప్రజాస్ఫూర్తి: రైతులు మధ్య దళారీల నమ్మి ధాన్యం విక్రయించి మోసపోవద్దని పిఎసిఎస్ చైర్మన్ చింతల దామోదర్ రెడ్డి సూచించారు. చౌటుప్పల్ మండలం మందోళ్ళగూడెం, నేలపట్ల, ఎస్ లింగోటం గ్రామాలలో పిఎసిఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను శుక్రవారం ఆయన ప్రారంభించారు. రైతులు ధాన్యాన్ని శుభ్రపరచి కేంద్రాల వద్దకు తీసుకురావాలన్నారు. ధాన్యంలో తేమ శాతం, తాలు లేకుండా చూసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి ముత్యాల నాగరాజు, పిఎసిఎస్ వైస్ చైర్మన్ చెన్నగోని అంజయ్య గౌడ్, డైరెక్టర్లు బోధన్ నర్సిరెడ్డి పద్ధతి వెంకటేశం దూర్కా కృష్ణ మాజీ ఎంపీటీసీ బూరుగు కృష్ణారెడ్డి, చిన్నగోని వెంకటేశం, బత్తుల శంకర్, తడక పారిజాత మోహన్, నాయకులు ఢిల్లీ మాధవరెడ్డి, యాట యోగానందం, సప్పిడి లక్ష్మారెడ్డి, యాదగిరి, శివకృష్ణ, వెంకటేశం, లింగస్వామి, ప్రకాష్ రెడ్డి, మల్లారెడ్డి, ఏఈఓ శంకర్, కార్యదర్శి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## ముస్తాబాద్ పోలీస్ స్టేషన్లో ఓపెన్ హౌస్




ప్రజాస్ఫూర్తి, ముస్తాబాద్: పోలీస్ అమరవీరుల వారోత్సవాల్లో భాగంగా ముస్తాబాద్ పోలీస్ స్టేషన్లో విద్యార్థులకు శుక్రవారం ఓపెన్ హౌస్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ముస్తాబాద్ ఎస్ఐ గణేష్ విద్యార్థులకు పోలీస్ శాఖలో అమలు అవుతున్న ఆధునాథ సాంకేతిక పరిజ్ఞానం గురించి, రిసెప్షన్ విధులు, ఫింగర్ ప్రింట్ , బ్లూ కోల్ట్, డయల్ 100, షీ టీం, భరోసా సెంటర్, గంజాయి కిట్ పని తీరు, పోలీస్ శాఖలో ఉపయోగిసస్తున్న ఆయుధాలు, పోలీస్ రికార్డ్స్, పోలీస్ స్టేషన్ పని తీరుపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ స్టేషన్ సిబ్బంది, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఓయూ విసిగా బాధ్యతలు చేపట్టిన ప్రొఫెసర్ ఎమ్. కుమార్ కు శుభాకాంక్షలు



ప్రజాస్ఫూర్తి, కాప్రా: ప్రతిష్టాత్మక వందేళ్ల చరిత్ర కలిగిన ఉస్మానియా యూనివర్సిటీ నూతన వి సి గా పదవీ బాధ్యతలు చేపట్టిన ప్రొఫెసర్ ఎమ్.కుమార్ ని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి శుక్రవారం మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మల్కాజ్ గిరి పార్లమెంట్ బిఆర్ఎస్ పార్టీ ఇంఛార్జి రాగిడి లక్ష్మారెడ్డి, బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు పసుల ప్రభాకర్ రెడ్డి , గంధం నాగేశ్వర్ రావు, సాయి జెన్ శేఖర్, కంచర్ల సోమిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## కొత్తగూడెం, పాల్వంచ, పరిసర గ్రామాలతో 'కుడ' ఏర్పాటు

* **జంట పట్టణాల అభివృద్ధికి 'కుడ' దోహదపడుతుంది : కూనంనేని**



ప్రజా స్ఫూర్తి, భద్రాద్రి కొత్తగూడెం : కొత్తగూడెం, పాల్వంచ పట్టణాలు, పరిసర గ్రామాలను కలుపుతూ హెచ్ఎండిఏ తరహాలో కొత్తగూడెం అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ (కుడ) ఏర్పాటు చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం నుంచి జీవో నెంబర్ 177 జారీ అయ్యింది. 'కుడ' ఏర్పాటుతో కొత్తగూడెం, పాల్వంచ పట్టణాలు సమగ్రంగా అభివృద్ధి సాధిస్తాయని స్థానిక ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు పలుమార్లు ప్రభుత్వ పెద్దల దృష్టికి తీసుకెళ్లిన ఫలితంగా ప్రభుత్వం జీవో జారీచేసింది. ఈ సందర్భంగా కూనంనేని మాట్లాడుతూ కొత్తగూడెం, పాల్వంచ పట్టణాలు పారిశ్రామిక ప్రాంతాలుగా రోజురోజుకు విస్తరిస్తున్నాయని, షెడ్యూల్ భూములు, సింగరేణి, ఇతర పరిశ్రమల భూములు ఎక్కువగా ఉండటంతో 'కుడ' ఏర్పాటు వలన ఈ ప్రాంతాలు సమగ్రంగా అభివృద్ధి సాదించేందుకు దోహదపడుతుందన్నారు. కొత్తగూడెం, పాల్వంచ పట్టణాలను అభివృద్ధిలో మహానగరాలకు ధీటుగా అభివృద్ధి సాధించాలంటే 'కుడ' ఏర్పాటు తప్పనిసరిగా గుర్తించి ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లడంతో ప్రభుత్వం సానుకూలంగా స్పందించి 'కుడ'ఏర్పాటుకు ఆమోదం తెలిపి జీవో జారీచేసింది కూనంనేని తెలిపారు. అనతికాలంలో జంట పట్టణాలతోపాటు నియోజకవర్గం ఊహించని రీతిలో అభివృద్ధి సాదిస్తుందని, పారిశ్రామికంగా మరింత అభివృద్ధి సాధించి యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు మెరుగుపడతాయని తెలిపారు. తన విజ్ఞప్తిపై స్పందించి 'కుడ' ఏర్పాటుకు జీవో జారీచేసిన ప్రభుత్వానికి కూనంనేని అభినందనలు తెలిపారు.

## ప్రతి గ్రామానికి మౌలికవసతులు కల్పించేవరకు విశ్రమించను

* **కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు**



ప్రజా స్ఫూర్తి,భద్రాద్రి కొత్తగూడెం: లక్ష్మీదేవిపల్లి మండల పరిధిలోని శ్రీనగర్ కాలనీ, ఎదురుగడ్డ, గౌండ్ల రామవరం గ్రామాల్లో రూ.29లక్షల వ్యయంతో నిర్మించనున్న సిసి డ్రైన్ల నిర్మాణానికి కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు శుక్రవారం శంకుస్థాపన చేశారు. రూ.20 లక్షల వ్యయంతో నిర్మించిన శ్రీనగర్ కాలనీ గ్రామ పంచాయతి కార్యాలయాన్ని అయన ప్రారంభించారు.

ఈ సందర్భంగా కూనంనేని మాట్లాడుతూ నియోజకవర్గంలోని ప్రతి గ్రామానికి మౌలిక వసతులు కల్పించడమే లక్ష్యంగా నిరంతరం శ్రమిస్తున్నామన్నారు. నూతనంగా శ్రీనగర్ గ్రామ పంచాయతీకి నిర్మించిన కార్యాలయంతో ప్రజలు మరిన్ని మెరుగైన సేవలు అందుతాయని తెలిపారు. సాయిబాబా గుడి వద్ద నిర్మించనున్న రిటైనింగ్ వాల్ నిర్మాణంతో ఆ ప్రాంతాలకు వరద ముంపు నుంచి నివారణ లభిస్తుందని, త్వరలో పూర్తిస్థాయిలో రిటైనింగ్ వాల్ నిర్మాణం చేపడతామని తెలిపారు. తహసీల్దార్ కె వి ప్రసాద్, ఎంపిడివో చలపతిరావు, పంచాయతి రాజ్ డిఈ రామకృష్ణ, ఎంపివో శ్రీనివాస్, ఏఈ శివలాల్ నాయకులు, ఇరిగేషన్ ఏఈ వెంకటస్వామి, ఎస్ కె సాబీర్ పాషా, కంచర్ల చంద్రశేఖర్, తాళ్లూరి వెంకటేశ్వర్లు, చంద్రగిరి శ్రీనివాసరావు, లగడపాటి రమేష్ చాంద్, పెద్దబాబు, పూనెం శ్రీనివాస్, అన్వర్ పాషా, కోళ్ల పద్మ, జగన్, కళ్లెం సత్యనారాయణ, ధనలక్ష్మి, రత్నకుమారి, బలరాం నాయక్, అర్జునరావు, బోళ్ల లక్ష్మ రెడ్డి, బైకాని కృష్ణ, పూర్ణచందర్ రావు, ఉపేందర్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.



## ప్రభుత్వాలు మారిన మారని విద్యార్థుల భవిష్యత్

**- ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు కుర్ర రాకేష్**

ప్రజాస్ఫూర్తి, ముస్తాబాద్: ప్రభుత్వాలు మారిన విద్యార్థుల భవిష్యత్ మాత్రం మారడం లేదని ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు కుర్ర రాకేష్ అన్నారు. పెండిరగ్లో ఉన్న స్కాలర్షిప్స్, ఫీజు రియంబర్స్మెంట్ విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ముస్తాబాద్ తహశీల్దార్ కార్యాలయాన్ని శుక్రవారం ముట్టడిరచారు. అనంతరం తహశీల్దార్కు వినతి పత్రాన్ని సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో సీఎం రేవంత్ రెడ్డి స్కాలర్షిప్, ఫీజు రీయింబర్స్మెంట్ విడుదల చేస్తామని మీడియా ముఖంగా మాట్లాడి మాటలకే పరిమితం అయిపోవడం సిగ్గు చేటని, తక్షణమే పెండిరగ్లో ఉన్నటువంటి స్కాలర్షిప్స్, పెండిరగ్ ఫీజు రియంబర్స్మెంట్ 8300 కోట్ల రూపాయల విడుదల చేయాలని డిమాండ్ చేశారు. లేకపోతే భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో విద్యార్థుల అంతా ఒకటి ఉద్యమాలకు పిలుపునిస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ మండల నాయకులు బండి ప్రణయ్, విద్యార్థులున్నారు.


## మహా పాదయాత్రకు బయలుదేరిన మాల మహానాడు నాయకులు



ప్రజాస్ఫూర్తి , నాగారం:మాలల మహా పాదయాత్రకు నాగారం మండలం నుండి వివిధ గ్రామాల మాల మహానాడు నాయకులు శుక్రవారం భద్రాచలం కు బయలుదేరి వెళ్ళినారు. బయలుదేరి వెళ్లిన వారిలో మాల మహానాడు జిల్లా నాయకులు గొడిశాల అనిల్, చిలుకూరి చిరంజీవి, ఫణిగిరి మాల మహానాడు గ్రామ శాఖ అధ్యక్షులు గోరంట్ల లక్ష్మయ్య, చిలుకూరి మణికుమార్, బూరుగుల ఎల్లయ్య, యాట వినోద్, బందెల శేఖర్, నాగారం గ్రామ శాఖ అధ్యక్షులు ఎలుక ప్రసాద్, తదితరులు ఉన్నారు.

# ఏసీబీ కి చిక్కిన అవినీతి చేపలు

* **రెడ్ హండెడ్ గా దొరికిన మున్సిపల్ ఏఈ, వర్క్ ఇన్స్పెక్టర్ లు.**



ఘటకేసర్, (ప్రజా స్ఫూర్తి ) : వినాయక నిమిజ్జనం సందర్భంగా క్రేన్ లు ఏర్పాటు చేసిన కంట్రాక్టర్ కు బిల్లులు మంజూరు చేసేందుకు రూ.80 వేలు లంచం తీసుకుంటు ఘట్ కేసర్ మున్సిపల్ ఏఈ రాజశేఖర్, వర్క్ ఇన్స్పెక్టర్ సన్నీ లను ఏసీబీ అధికారులు శుక్రవారం రెడ్ హ్యాండెడ్ గా పట్టుకున్నారు. ఏసీబీ రంగారెడ్డి యూనిట్ డీఎస్పీ అనంద్ కుమార్ తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి.. ఘట్ కేసర్ మున్సిపల్ కాంట్రాక్టర్ శివరాత్రి కుమార్ వినాయక చవితి నిమజ్జనం సందర్భంగా టెండర్ లో పాల్గొని ఎదులాబాద్ లక్ష్మీ నారాయణ చెరువు వద్ద 3 క్రేన్ లను లు ఏర్పాటు చేశాడు. అందుకు సంబంధించిన రూ.10 లక్షల బిల్లులు రావలసి ఉండగా బోడుప్పల్ కార్పోరేషన్ ఏఈ మంగురావు రాజశేఖర్ ప్రస్తుతం ఘట్ కేసర్ మున్సిపల్ ఇంచార్జి ఏఈ గా భాధ్యతలు నిర్వహిస్తున్నాడు. అవుట్ సోర్సింగ్ వర్క్ ఇన్ స్పెక్టర్ గా మేడే సున్నీలు పలు కారణాలు చెప్పు జాప్యం చేస్తున్నారు. బిల్లు మంజూరు కావాలంటే రూ.1.5 లక్షలు లంచం డిమాండ్ చేశారు. చేసేది లేక ఏసీబీ అధికారులను సంప్రదించాడు. వారి సూచనల మేరకు ఏఈ కి రూ.80 వేలు, వర్క్ ఇన్స్పెక్టర్ కు రూ.30 వేలు యిచ్చేందుకు ఒప్పందం కుదుర్చుకున్నాడు. శుక్రవారం మద్యాహ్నం లంచం డబ్బులు యిచ్చేందుకు బోడుప్పల్ కార్పోరేషన్ కార్యాలయానికి వెళ్లగా ఆఫీసులో వద్దు ఇంటి వద్ద తీసుకుంటానని వెళ్లాడు. కాంట్రాక్టర్ కుమార్ ఏఈ రాజశేఖర్ కు అతని ఇంట్లో లంచం యిస్తుండగా ఏసీబీ రంగారెడ్డి యూనిట్ డీఎస్పీ అనంద్ కుమార్ సిబ్బందితో కలిసి రెడ్ హండెడ్ పట్టుకున్నారు. నిందితున్ని అదుపులోకి తీసుకుని ఘట్ కేసర్ మున్సిపల్ కార్యాలయానికి తరలించారు. మున్సిపాలిటీలో అవుట్ సోర్సింగ్ వర్క్ ఇన్స్పెక్టర్ మేడె సున్నీ కి ఫోన్ ఫే ద్వారా రూ.30 వేలు పంపటంతో అతన్ని అదుపులోకి తీసుకున్నారు. తీసుకున్న లంచం డబ్బులను స్వాధీనం చేసుకున్నారు. ఈ కేసులో ఎవరెవరి పాత్ర ఉంది ఇంకేవరైనా ఉన్నారా అనే అంశంపై విచారణ జరుపుతున్నట్లు తెలిపారు. లంచం తీసుకున్న ఇద్దరు నిందితులను రిమాండ్ కు తరలించి కేసు దర్యాప్తు జరుపుతున్నట్లు ఏసీబీ డీఎస్పీ అనండ్ కుమార్ తెలిపారు.

## ప్రకృతి ఆశ్రమానికి మైకు వితరణ




ప్రజా స్ఫూర్తి, భద్రాద్రి కొత్తగూడెం: కొత్తగూడెం బస్టాండ్ సమీపంలో ప్రజా కవి జయరాజ్ ఆధ్వర్యంలో నడుస్తున్న, సింగరేణి సాహితీ, సాంస్కృతిక, వికాస, యోగ కేంద్రం (ప్రకృతి ఆశ్రమానికి) సింగరేణి అధికారులు హ్యాండ్ మైక్ ను వితరణగా అందించారు. శుక్రవారం సాయంత్రం ఆశ్రమం కోఆర్డినేటర్ సుగుణ రావుకి అందజేశారు. మైక్ సెట్ వితరణ చేసిన వారిలో జియాలజీ డివైజియం ఎం. చంద్రమౌళి, డ్రిల్లింగ్ డిప్యూటీ జీఎం డి. గోవర్ధన్ రావు, జియాలజీ డిప్యూటీ జీఎం బి. వీర్రాజు, జియాలజీ డిప్యూటీ జీఎం ఎస్. శ్రీనివాస్, ఎక్స్ప్లోరేషన్ సూపర్డెంట్ వి. సుమన్ లు ఉన్నారు. ఈ సందర్భంగా వారు ఆశ్రమం ద్వారా జరుగుతున్న సేవలను తెలుసుకొని, ఆశ్రమ సభ్యులను, నిర్వాహకులను అభినందించారు.


## మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి పై అనుచిత వ్యాఖ్యలు చేస్తే ఊరుకునేది లేదు ఖబర్దార్ గాదరి కిషోర్ కుమార్

**: బిక్కి శ్రీను**



ప్రజాస్ఫూర్తి నాగారం:ఖబర్దార్ గాదరి కిషోర్ కుమార్ అని కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు బిక్కి శ్రీను హెచ్చరించారు. శుక్రవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్ర రోడ్డు భవనాల శాఖ , సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి గురించి మాట్లాడే ముందు నోరు అదుపులో పెట్టుకొని మాట్లాడాలని అన్నారు. తుంగతుర్తి నియోజకవర్గం లో నీవు చేసిన ఆరాచకాలకే ప్రజలు గత ఎన్నికల్లో తగిన గుణపాఠం చెప్పారని అన్నారు. ఇకనైనా మారకపోతే తుంగతుర్తి నియోజకవర్గం లో ప్రజలు తిరగనియ్యారని అన్నారు. రాజకీయాల్లో అనుభవజ్ఞులు రాష్ట్ర మంత్రి పదవిలో ఉన్నటువంటి గొప్ప వ్యక్తిని కొజ్జా అని మాట్లాడటం నీ డబ్బు బలుపు అహంకారానికి నిదర్శనమని అన్నారు. మరోసారి కోమటిరెడ్డి కుటుంబం జోలికి వస్తే రాజకీయంగా బొంద పెడుతామని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కదారి సోమయ్య చిప్పలపల్లి ఉపేందర్ కొమ్ము యాకస్వామి కడియం శ్యాంప్రసాద్ పత్తేపురం రాఖి మల్లెపాక గణేష్ తదితరులు పాల్గొన్నారు.


## ప్రగతినగర్ లోని నాలా ను విస్తరించాలని ఉప కమిషనర్ కు వినతి



కూకట్ పల్లి, (ప్రజాస్ఫూర్తి) : మూసాపేట ప్రగతినగర్ లోని నాలా ను విస్తరించాలని కూకట్ పల్లి నియోజకవర్గ ఇచ్చిన యువజన కాంగ్రెస్ ఇంచార్జ్ జిట్ట సునీల్ కుమార్ యాదవ్ అన్నారు. శుక్రవారం జిహెచ్ఎంసి మూసాపేట్ సర్కిల్ ఉప కమిషనర్ రమేష్ ని ఆయన మర్యాదగా పూర్వకంగా కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా మూసాపేట్ ప్రగతి నగర్ వసుంధర ఆసుపత్రి వెళ్లే దారి తరచుగా ట్రాఫిక్ ఇబ్బందులు ఎదురవుతున్నాయని, దానికి గల కారణం అక్కడ ఉన్న నాలాను విస్తరించకపోవడమన్నారు. నాలాను పరిశీలించి విస్తరింపజేసి ప్రజలు పడుతున్న ట్రాఫిక్ ఇబ్బందులను తీర్చాల్సిందిగా వినతి పత్రంలో కోరారు.

## కాలనీ ప్రజలందరూ ఐకమత్యంగా ఉండి ఆలయ నిర్మాణాన్ని పూర్తి చేసుకోవాలి

**ఆల్విన్ కాలనీ డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్**



శేరిలింగంపల్లి, (ప్రజాస్ఫూర్తి) : కాలనీ ప్రజలందరూ ఐకమత్యంగా ఉండి ఆలయ నిర్మాణాన్ని పూర్తి చేసుకోవాలని ఆల్విన్ కాలనీ డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ సూచించారు. ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని పీజేఆర్ నగర్ కాలనీ లో నూతనంగా నిర్మిస్తున్న శ్రీ పెద్దమ్మతల్లి ఆలయ నిర్మాణ పనులను కార్పొరేటర్ శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ గత ఎన్నో సంవత్సరాలుగా పూజలందుకుంటున్న పెద్దమ్మ తల్లి అమ్మవారికి ఆలయాన్ని నిర్మించుకోవడం సంతోషకరమైన విషయం అని అన్నారు.

# పర్యావరణాన్ని సంరక్షించడం మనందరి బాధ్యత

- **రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ**
- **ఖమ్మం బౌద్ధ స్థూపం అభివృద్ధితో పర్యాటకుల సంఖ్య పెరుగుతుంది**
- **ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు ఎడ్యుకేషన్ టూర్ నిర్వహణను మెచ్చుకున్న గవర్నర్**





ప్రజాస్ఫూర్తి,ఖమ్మం : ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ ఫలాలు సమాజంలోని ప్రతి ఒక్కరికి అందాలని, ప్రతి ఒక్కరూ అభివృద్ధిలో భాగస్వామ్యం కావాలని రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ తెలిపారు.శుక్రవారం రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ ఖమ్మం కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురాం రెడ్డి, గవర్నర్ ప్రిన్సిపల్ సెక్రెటరీ బుర్ర వెంకటేశం, జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్, పోలీస్ కమీషనర్ సునీల్ దత్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ, మునిసిపల్ కమీషనర్ అభిషేక్ అగస్త్య లతో కలిసి జిల్లా అధికారులు, ప్రముఖులు, కళాకారులు రచయితలు, క్రీడాకారులతో ముఖాముఖి నిర్వహించారు. ఖమ్మం జిల్లా ప్రాముఖ్యం, సంస్కృతి, సంప్రదాయాలు, వివిధ శాఖల ద్వారా అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల వివరాలను కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా రాష్ట్ర గవర్నర్ కు తెలియజేశారు. ఈ సందర్భంగా గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ మాట్లాడుతూ,పద్మశ్రీ అవార్డు గ్రహీత వనజీవి రామయ్య లాగే తాను పర్యావరణ వేత్తగా తన కెరియర్ ను ప్రారంభించానన్నారు. ప్రకృతి దైవంతో సమానమనే భావన మన అందరిలో ఉండాలని, ధర్మో రక్షితః రక్షితః నినాదం ప్రకారం పర్యావరణాన్ని రక్షించడం మనందరి బాధ్యత అని అన్నారు. ఖమ్మం జిల్లాలో అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాల అమలు తీరు బాగుందని ప్రశంసించారు. జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలల్లో న్యూట్రిషన్ గార్డెన్ ఏర్పాటు చేయడం చాలా బాగుందని, కొత్తగూడెం జిల్లాలో పాఠశాలల్లో మెడిసినల్ మొక్కలు పెంచుతున్నారని, ఖమ్మం జిల్లాలోను ఇది అమలు చేయాలని గవర్నర్ సూచించారు. జిల్లాలోని ప్రతి ఇంటిలో మొక్కలు పెంచాలని, చెట్లు మన జీవనానికి ఎంతగానో దోహదపడతాయని అన్నారు. ఖమ్మం జిల్లా పర్యాటకంగా అభివృద్ధి చెందేందుకు ఎంతో అవకాశం ఉందని, సార్ నాథ్ లాగా బౌద్ధ స్థూపం అభివృద్ధి కావాలని, అనేక మంది పర్యాటకులు జిల్లాకు రావాలని గవర్నర్ ఆకాంక్షించారు. ఖమ్మం జిల్లాలో ప్రభుత్వ పాఠశాలలోని విద్యార్థులకు ఏర్పాటు చేసిన ఎడ్యుకేషనల్ టూర్ చాలా బాగున్నాయని, క్షేత్ర స్థాయి పర్యటనలతో పిల్లలు పాఠ్య పుస్తకాల కంటే మెరుగ్గా నేర్చుకుంటారని తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా పిల్లల ఎడ్యుకేషన్ టూర్ నిర్వహించాలని గవర్నర్ సూచించారు. డబ్బుతో మాత్రమే అభివృద్ధి సాధ్యం కాదని, సమయం, మంచి విజన్, చిత్తశుద్ధి అవసరమని అన్నారు. ఖమ్మం జిల్లాలో అనేక పురావస్తు శాఖ ప్రదేశాలు, దేవాలయాలు, స్టెప్ వెల్స్ ఉన్నాయని అన్నారు.ప్రకృతి నుండి వచ్చే భారీ వర్షాలు, విపత్తులను మనం ఎవరం ఆపలేమని, విపత్తుల సమయంలో ప్రాణ నష్టం తక్కువగా జరిగే విధంగా, వరద ప్రభావిత ప్రాంతాల ప్రజలకు చేపట్టిన పునరావాస చర్యలు, ప్రజలకు పరిహారం సకాలంలో అందజేసి ఆదుకున్న విధానం అభినందనీయమని గవర్నర్ కొనియాడారు. వరదలు వంటి విపత్తు సమయాలలో ప్రజలు ఆధార్ కార్డు, పాన్ కార్డు, చదువుకు సంబంధించిన సర్టిఫికెట్లు కోల్పోతారని, వాటిని ప్రజలకు త్వరగా అందించేందుకు ప్రత్యేకంగా క్యాంప్ లు నిర్వహించడం పట్ల కలెక్టర్ ను గవర్నర్ అభినందించారు. ఖమ్మం జిల్లాను దారిద్ర్య రేఖ నుంచి పైకి తీసుకొచ్చే లక్ష్యంలో అధికారులు, ప్రజా ప్రతినిధులు, ప్రముఖులు, రచయితలు, కళాకారులు భాగస్వాములు కావాలని అన్నారు. విద్య, వైద్య రంగాలలో జిల్లా మెరుగైన స్థానంలో ఉందని అన్నారు.జిల్లాలో మరోసారి పర్యటించినప్పుడు ప్రముఖులతో పర్యాటక ప్రాంతాలను పరిశీలిస్తానని గవర్నర్ తెలిపారు. ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి మాట్లాడుతూ ఖమ్మం జిల్లా పర్యటనకు విచ్చేసినందుకు రాష్ట్ర గవర్నర్ కు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ,ఖమ్మం జిల్లాలో డెంగ్యూ, అనీమియా కేసులు అధికంగా నమోదయ్యేవని, గత కొన్ని సంవత్సరాలుగా తీసుకున్న చర్యల వల్ల నేడు గణనీయంగా తగ్గించామని, అనీమియా కేసులను గత మూడు సంవత్సరాలుగా ఆరు వంతుల వరకు తగ్గాయని తెలిపారు. జిల్లాలో 1512 ప్రభుత్వ పాఠశాలల్లో 1,53,967 మంది విద్యార్థులు చదువుతున్నారని అన్నారు. అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీల ద్వారా 31 కోట్లతో పాఠశాలల్లో మౌళిక వసతుల కల్పన పనులు చేపట్టామని కలెక్టర్ తెలిపారు. జిల్లాలోని 50 ప్రభుత్వ పాఠశాలల్లో ముందస్తుగా కిచెన్ గార్డెన్ ఏర్పాటు చేశామని అన్నారు. మధ్యాహ్న భోజన నాణ్యత పరిశీలన, విద్యార్థులకు అవసరమైన గైడెన్స్ అందించేందుకు జిల్లా అధికారులు ప్రతి బుధవారం ప్రభుత్వ పాఠశాలలను తనిఖీ చేస్తున్నారని అన్నారు. మధిర అసెంబ్లీ నియోజకవర్గం ఎర్రుపాలెం మండలంలో 20 వేల మంది మహిళా సంఘాల సభ్యులతో ఇందిరా మహిళా డైరీ ఏర్పాటు చేశామని అన్నారు. పద్మశ్రీ అవార్డు గ్రహీత వనజీవి రామయ్య మాట్లాడుతూ,చెట్లను మనం కాపాడితే చెట్లు మనల్ని కాపాడతాయని అన్నారు. భవిష్యత్తులో ప్రభుత్వానికి ఆదాయం లభించే విధంగా ఎర్రచందనం, శ్రీ గంధం మొక్కలు పెంచుతున్నామని అన్నారు. చెట్లు పెంపకానికి ఉపయోగపడే విధంగా హరిత వేతనం పెంచాలని, ఇల్లు ఇప్పించాలని, తాను నాటిన మొక్కలు ఎండిపోకుండా గ్రామాల సిబ్బందితో నీళ్లు పోయించాలని ఆయన జిల్లా యంత్రాంగాన్ని అధికారులను విజ్ఞప్తి చేశారు. నంది అవార్డు గ్రహీత కవి దేవేంద్ర మాట్లాడుతూ, బాల కార్మికులపై రాసిన గీతానికి నంది అవార్డు 2003 సంవత్సరంలో లభించిందని తెలిపారు. సీనియర్ స్టేజ్ ఆర్టిస్ట్ పుతుంబాక శ్రీకృష్ణ ప్రసాద్ మాట్లాడుతూ గత 50 సంవత్సరాలుగా కళాకారుల సంక్షేమం కోసం పనిచేస్తున్నామని, ఖమ్మం జిల్లాలోని పేద కళాకారుల జాబితా రాష్ట్రానికి పంపామని, వారికి దయచేసి కళాకారుల పెన్షన్ మంజూరు చేయాలని కోరారు. జిల్లాలో ఉన్న నాటక రంగ సంస్థలకు ఆర్థిక సహాయం అందజేయాలని , రాష్ట్ర స్థాయిలో పౌరాణిక నాటక పోటీలను నిర్వహించాలని విజ్ఞప్తి చేశారు. జిల్లా రెడ్ క్రాస్ సొసైటీ అధ్యక్షులు చంద్రమోహన్ మాట్లాడుతూ,1870 వరద ప్రభావిత కుటుంబాలకు గవర్నర్ అందించిన నిధులతో సహాయం అందించామని అన్నారు. 5600 సీనియర్ సిటిజన్ లకు సంవత్సరంలో 111 గ్రామాల్లో పేషెంట్లకు వైద్య సహాయం అందించామని అన్నారు. కాళోజీ అవార్డు గ్రహీత కవి డాక్టర్ సీతారాం మాట్లాడుతూ,న్యాక్ చే దేశంలోనే ఏ++రేటింగ్ పొందిన కళాశాలలో తాను అధ్యాపకునిగా పని చేస్తున్నానని అన్నారు. ఎమునూరు రాళ్ళపై గవర్నర్ కు కవిత వినిపించారు. అనంతరం అంతర్జాతీయ క్రీడాకారిణీ పవిత్రా చారీ, అంతర్జాతీయ సెయిలర్ పి. అఖిల్, స్టేజీ ఆర్టిస్ట్ తాటి కొండల నరసింహా రావు, కేంద్ర సాహిత్య అకాడమీ సభ్యులు కవి ప్రసెన్ సాహిత్య, సీనియర్ ఆర్టిస్ట్ ఎన్. రవి, కవి మువ్వా శ్రీనివాస రావు, వ్యాఖ్యాత, తెలుగు టెక్స్ట్ బుక్ రచయిత కన్నెగంటి వెంకటయ్య, కవి, ఫైవెర్ అఫ్ ఫ్రంట్ అవార్డు గ్రహీత ఇబ్రహీం నిర్గున్, జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత పీసర ప్రభాకరరెడ్డి, సీనియర్ డ్యాన్స్ మాస్టర్ ఆచార్య ఎస్. మాధవరావు లతో గవర్నర్ కు తాము సంబంధిత రంగాల్లో అందిస్తున్న సేవల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వర రావు, శిక్షణ సహాయ కలెక్టర్ మృణాల్ శ్రేష్ఠ, జెడ్పి సిఇఓ దీక్షా రైనా, డిఆర్డీవో సన్యాసయ్య, డిఇఓ సోమశేఖర శర్మ, సంబంధిత శాఖల జిల్లా అధికారులు , తదితరులు పాల్గొన్నారు.

# 20 పడకల తల సేమియా సికిల్ ఎనీ మియా వార్డు ప్రారంభం



ప్రజా స్ఫూర్తి,భద్రాద్రి కొత్తగూడెం: మారుమూల ఆదివాసి గిరిజన గ్రామాలలోని గిరిజన కుటుంబాలలోని చిన్నారుల నుంచి మొదలుకొని పెద్దవారి వరకు సికిల్ సెల్ ఎనీమియా వ్యాధిని అరికట్టుటకు అన్ని చర్యలు చేపడతామని తెలంగాణ రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ అన్నారు. శుక్రవారం భద్రాచలం పట్టణంలోని మార్కెట్ సెంటర్లో 46 లక్షలతో నూతనంగా నిర్మించబడిన 20 పడకల తల సేమియా సికిల్ ఎనీ మియా వార్డును మహబూబాబాద్ ఎంపీ బలరాం నాయక్, భద్రాచలం శాసనసభ్యులు తెల్ల వెంకటరావు, ఫారెస్ట్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ పోదెం వీరయ్య, ప్రిన్సిపాల్ సెక్రటరీ టు గవర్నర్ వెంకటేష్, జాయింట్ సెక్రెటరీ టు గవర్నర్ భవాని శంకర్, సి ఎస్ కమిటీ సభ్యుల సమక్షంలో ఆయన ప్రారంభించారు. తల సేమియా ఎనిమియా వార్డును ప్రారంభించడానికి వచ్చిన తెలంగాణ రాష్ట్ర గవర్నర్ ను ఐటిడిఏ సహాయ ప్రాజెక్టు అధికారి జనరల్ డేవిడ్ రాజ్ ఏ టి డి ఓ అశోక్ కమిటీ సభ్యులు స్వాగతం పలికారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గిరిజన ప్రాంతంలో వైద్య సేవలను అభివృద్ధి పరచుటకు భద్రాచలం ఏరియా ఆసుపత్రిని కేంద్రం నిధుల నుండి సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిగా అభివృద్ధి పరుచుటకు ప్రతిపాదనలు పంపడం పట్ల ఆయన సానుకూలంగా స్పందించారు. అనంతరం వార్డులను పరిశీలించి 21 సంవత్సరంల నుండి తల సేమియా వ్యాధితో బాధపడుతున్న వెంకట రామమ్మ, ప్రవర్ష, ఇందు ,సంపత్, కార్తికేయ, నెలకు ఒకసారి రక్తం ఎక్కించుకుంటూ జీవితం కాపాడుకుంటున్న వారిని పరామర్శించి నూతన దుస్తులు బహూకరించారు. తదుపరి రక్తనిది కేంద్రంను సందర్శించి తల సేమియా సికిల్ సేల్ ఎనిమియా వ్యాధి నిర్ధారణ పరికరాలు అందజేస్తున్న ఐ టి సి పి ఎస్ పి డి వారిని అభినందించారు. తల సేమియా సికిల్ సేల్ ఎనిమియా వ్యాధిగ్రస్తులకు వైద్య సదుపాయాలు మెరుగుపరుస్తామని ఆరోగ్యశ్రీ పథకంలో నమోదు చేయడానికి అర్హత పొందినందున తప్పనిసరిగా మారుమూల ప్రాంత గిరిజన కుటుంబాలలో సికిల్ సెల్ ఎనీమియా వ్యాధితో బాధపడుతున్న వారిని గుర్తించి తప్పనిసరిగా వైద్య సేవలు అందించాలని ఆయన అన్నారు. 2022 సంవత్సరం ఏప్రిల్ 11 నాడు గత గవర్నర్ తమిళ సాయి సౌందర్య రాజన్ తెలంగాణ రాష్ట్ర గిరిజన అభివృద్ధి కొరకు వార్డు నిర్మాణానికి శంకుస్థాపన చేయగా జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ సహకారంతో పూర్తి చేసిన భవనాన్ని గిరిజనుల సౌలాభ్యం కొరకు తన చేతుల మీదగా ప్రారంభించడం చాలా సంతోషంగా ఉందని ఆయన తెలుపుతూ ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ , ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బి రాహుల్ ఐ ఆర్ సి ఎస్ జిల్లా కోఆర్డినేటర్ కాంతారావు , సభ్యులకు అభినందనలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఈ ఈ ట్రైబల్ వెల్ఫేర్ తానాజీ, డి ఈ హరీష్, ఏఈ శ్రీనివాస్, ఐ ఆర్ సి ఎస్ సంస్థ సభ్యులు రాములు, సూర్యనారాయణ, భాను ప్రసాద్, రాజారెడ్డి, కామేశ్వరరావు, పాకాల దుర్గాప్రసాద్, ఎం వి ఐ పుల్లయ్య, అబ్రహం, సత్యనారాయణ, వెంకట్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# సీసీ రోడ్డు పనులను నాణ్యతతో త్వరితగతిన పూర్తి చేయాలి

- **వివేకానందనగర్ డివిజన్ కార్పొరేటర్ మాధవరం రోజాదేవి రంగారావు**




శేరిలింగంపల్లి, (ప్రజాస్ఫూర్తి) : సీసీ రోడ్డు పనులను నాణ్యతతో త్వరితగతిన పూర్తి చేయాలని వివేకానందనగర్ డివిజన్ కార్పొరేటర్ మాధవరం రోజాదేవి రంగారావు అన్నారు. శుక్రవారం డివిజన్ పరిధిలోని వివేకానందనగర్ కాలనీలో సుమారు రూ.కోటి 50 లక్షలతో ప్రారంభమైన సెంటర్ డివైడర్, సిమెంట్ రోడ్డు పనులను కార్పొరేటర్ ఎఈ శ్రావణి, స్థానిక వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ వివేకానంద నగర్ కాలనీలో సెంటర్ డివైడర్ లేక పాదచార్లు , వాహనదారులు రోడ్డు క్రాస్ చేస్తూ ప్రమాదాల భారీన పడుతున్నారన్నారు. దీంతో ట్రాఫిక్ ఇబ్బంది అవుతుందన్నారు. సెంటర్ డివైడర్ పనులు , సిమెంట్ రోడ్డు పనులు తొందరగా నాణ్యతతో చేసి ప్రజలు ఇబ్బంది కలగకుండా చూడాలని కోరారు. ఈ కార్యక్రమంలో వివేకానంద నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి వెంకటేశ్వరావు , రామకృష్ణ స్ట్రీట్ అధ్యక్షులు పురేందర్ రెడ్డి , తదితరులు పాల్గొన్నారు.

# జనారణ్యంలా కుత్బుల్లాపూర్!

**హత్యాచార ఘటనలపై మౌనం!:**
**చిన్నారుల చిదిమేస్తుంటే స్పందించరా?:**
**కానారాని నాయకులు, సంఘాలు:**
**బాధితులకు దిక్కెవరు?:**
**పది రోజుల్లో రెండు దారుణ సంఘటనలు:**

ప్రజాస్ఫూర్తి, కుత్బుల్లాపూర్: యాంత్రిక జీవనానిని అలవాటుపడ్డ మనుషులు మర యంత్రాల్లా జీవిస్తూ రోజు రోజుకు సామాజిక బాధ్యతకు దూరమవుతున్నారు. ఎక్కడో సుదూరంలో వుండే ఢిల్లీ లాంటి ప్రాంతాల్లో హత్యాచార సంఘటనలు జరిగితే స్పందించి కొవ్వొత్తుల ర్యాలీలు తీసి సామజిక మాధ్యమాలలో స్టేటస్ లుగా పెట్టుకునే ప్రజలు తమ ఇండ్ల మధ్యన అభంశుభం తెలియని చిన్నారులు కామాందుల కర్కష చేతుల్లో నలిగిపోతూ ప్రాణాపాయ స్థితిలో కొట్టుమిట్టాడుతుంటే ఆ విషయమే తమకు పట్టనట్టుగా వ్యవహారిస్తున్నారు. ఇటీవల సూరారం ప్రాంతానికి చెందిన ఓ బాలిక ఉన్మాది చేతిలో దారుణ హత్యకు గురైన సంఘటన మరువకముందే బౌరంపేట్ లో ముక్కు పచ్చలారని ఓ పసిపాప కామాందుడి



చేతిలో హత్యాచారానికి గురై తీవ్ర గాయలతో ప్రాణపాయ స్థితిలో వుంది. మనుషుల రూపంలో వున్న రాక్షసుల చేతిలో పసిపాపల ప్రాణాలు పోతున్నా కుత్బుల్లాపూర్ ప్రజల్లో మాత్రం కాసింత స్పందన కరువైంది.పది రోజుల వ్యవదిలోనే రెండు దారుణ సంఘటనలు జరిగినా నాయకులు,ప్రజాసంఘాలు,విధ్యావేత్తలు, విద్యార్థి సంఘాలు,కుల సంఘాలు,మహిళా సంఘాలు మౌనం వహిస్తున్నారు. వారిది అరణ్య రోదనేనా?:అప్పుడప్పుడు ఇంటికి వచ్చే బందువేకదా అనుకుంటే ఆ బందువే రాబంధువై పసిపాపపై హత్యాచారం చేస్తున్నాడు!ఇంటి పక్కన వున్న వ్యక్తే కదా అని నమ్మితే అకారంగా చిన్నారుల ప్రాణాలు బలిగొంటున్నారు. ఇంటిదగ్గర ఆడుకుంటుంది కదా అనుకుంటే క్షణాల్లో తమ కూతురు కనిపించకుండా పోయి కామందుల చేతిలో హత్యాచారానికి గురై తీవ్ర గాయాలపాలవుతుంది.తమ కలల పంట అయిన తమ చిన్నారి అచేతన స్థితి చూసి ఆ తల్లిదండ్రులు గుండెలవిసేలా రోదిస్తున్నారు. అలాంటి ఆపత్కాలంలో వున్న బాధిత కుటుంబాలకు కొండంత అండ ఇచ్చేలా సమాజం మద్దతు కావాలి, వారికి గుండెగోస తీర్చేలా మేమున్నాం అని భరోసా ఇవ్వాలి.ఊహించని ఉపద్రవం తమ కూతురు బతుకును చిన్నాభిన్నం చేస్తుంటే వారికి న్యాయం జరిగే వరకు మనం అండగా నిలబడకుంటే జనారణ్యంలో బాధితులది అరణ్య రోదనే అవుతుంది.కన్ను మిన్ను కానక మదమెక్కి చిన్నారుల జీవితాలను చిదిమేస్తున్న కామాంధులకు వేగవంతంగా చట్టరీత్యా శిక్షపడేపడేలా ప్రతీ ఒక్కరూ గొంతెత్తి"సేవ్ గర్ల్" అంటూ నినదించాలి.లేదంటే నేడు బాధ్యతరహితంగా వున్న మనం రేపు బాధిత కుటుంబాలుగా మారే ప్రమాదం వుంది.

# తెలంగాణ వైపు దూసుకొస్తున్న ఏనుగుల గుంపు



**చింతలమానేపల్లి: మహారాష్ట్ర నుంచి తెలంగాణలోని కుమ్రంభీం జిల్లా వైపు భారీ గజరాజుల గుంపు కదులుతోంది. పెంచికల్ పేట్‌కు 30 కి.మీ. దూరంలో పెద్దసంఖ్యలో ఏనుగులు ఉన్నాయని ప్రజలు అప్రమత్తంగా ఉండాలని. అధికారులు డప్పు చాటింపులు చేస్తున్నారు. ఈ క్రమంలో ఏనుగులు ఎటువంటి బీభత్సం సృష్టిస్తాయోనని స్థానికులు భయాందోళనలకు గురవుతున్నారు. ఈ నేపథ్యంలోనే ప్రజలు అప్రమత్తంగా ఉండాలని పెంచికల్‌పేట్‌లో అటవీశాఖ అధికారులు డప్పు చాటింపు వేయించారు.**

## బాంబు బెదిరింపు మెయిల్స్..
## విస్తారా విమానం దారి మళ్లింపు

**నేషనల్ బ్యూరో:** విమానాలకు బాంబు బెదిరింపు మెయిల్స్ ఇటీవల కామన్ అయిపోయాయి. ప్రతి నిత్యం ఏదో ఒక విమానానికి బెదిరింపు కాల్స్ వస్తూనే ఉన్నాయి. తాజాగా విస్తారా ఫ్లైట్ కు బాంబు బెదిరింపు వచ్చింది. దీంతో విమానం దారి మళ్లించారు. ఇండిగో, విస్తారా, ఆకాశ ఎయిర్‌లైన్స్‌కు చెందిన విమానాలకు బెదిరింపులు రావడంతో ఆయా సంస్థల అధికారులు అప్రమత్తమయ్యారు. ముందు జాగ్రత్త చర్యలు చేపట్టారు. ఎయిర్‌పోర్టుల్లో భద్రతా సిబ్బంది క్షుణ్ణంగా తనిఖీలు చేశారు. ఈ క్రమంలో ఢిల్లీ నుంచి హైదరాబాద్ రావాల్సిన విస్తారా విమానాన్ని దారి మళ్లించారు.




# డర్టీ టాక్స్... కోర్టు సీరియస్

- **కొండా సురేఖ అలాంటి వ్యాఖ్యలు చేయొద్దని చురక**
- **వెంటనే ఆమె మాట్లాడిన వీడియోలు తొలగించాలని ఆదేశం**

**తెలంగాణ బ్యూరో:** మంత్రి కొండా సురేఖ మీద బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పరువు నష్టం దావా వేసిన విషయం తెలిసిందే. ఈ కేసును శుక్రవారం విచారించిన సిటీ సివిల్ కోర్టు కీలక ఆదేశాలు జారీ చేసింది. మంత్రి కొండా సురేఖ భవిష్యత్ లో ఇటువంటి కామెంట్లు చేయొద్దని సూచించింది. వెంటనే ఆమె మాట్లాడిన వీడియోలను సోషల్ మీడియా నుంచి తొలగించాలని ఆదేశాలు జారీ చేసింది. అనంతరం తదుపరి విచారణను కోర్టు వచ్చే నెల 21కి వాయిదా వేసింది. తన పరువుకు భంగం కలిగేలా కొండా సురేఖ వ్యాఖ్యలు చేశారంటూ ఆమెపై రూ.100కోట్లకు కేటీఆర్ దావా వేసిన విషయం తెలిసిందే.

# అంతర్జాతీయ స్థాయిలో బాపూ ఘాట్ అభివృద్ధి

- **గాంధీ వారసులుగా ఈ కార్యక్రమం చేపడతాం**
- **ప్రపంచమంతా హైదరాబాద్ వైపు చూడాలి**
- **ఈసా, మూసీ నదులు కలిసే చోట బాపూ ఘాట్**
- **సదరన్ సమ్మిట్ 2024లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి**



**తెలంగాణ బ్యూరో:** అంతర్జాతీయ స్థాయిలో బాపూ ఘాట్ ను అభివృద్ధి చేస్తామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. గాంధీ వారసులుగా తాము ఈ నిర్మాణం చేపడతామని చెప్పారు. ప్రపంచం మొత్తం హైదరాబాద్ వైపు చూసేలా చేస్తామన్నారు. ద సదరన్ రైసింగ్ సమ్మిట్ 2024 కార్యక్రమంలో ముఖ్యమంత్రి రేవంత్ పాల్గొని ప్రసంగించారు. అంతర్జాతీయ స్థాయిలో గాంధీ ఐడియాలజీ కేంద్రంగా బాపూ ఘాట్ ను అభివృద్ధి చేస్తామన్నారు. ప్రపంచమంతా హైదరాబాద్ వైపు చూసేలా బాపూ ఘాట్ అభివృద్ధి చేయబోతున్నామని తెలిపారు. ఈసా, మూసా నదులు కలిసే చోట బాపూ ఘాట్ ఉందన్నారు. పటేల్ విగ్రహంలా... బాపూ ఘాట్ లో గాంధీజీ విగ్రాహాన్ని ఏర్పాటు చేస్తామనిత తెలిపారు. మూసీ పునరుజ్జీవాన్ని, బాపూ ఘాట్ అభివృద్ధిని బీజేపీ వ్యతిరేకిస్తోందని మండిపడ్డారు. గాంధీ వారసులుగా మేం బాపూ ఘాట్ ను అంతర్జాతీయ స్థాయిలో అభివృద్ధి చేసి తీరుతామని స్పష్టం చేశారు. దీన్ని బీఆర్ఎస్, బీజేపీ ఎందుకు అడ్డుకోవాలని చూస్తున్నాయి? అని సీఎం ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో దక్షిణ భారతానికి చెందిన రాజకీయ, పారిశ్రామిక, సినీ ప్రముఖులు, రచయితలు, వ్యాపారవేత్తలు పాల్గొన్నారు.



## అమీర్ పేటలో ఫుడ్ సెఫ్టీ అధికారుల తనిఖీలు

- **వాసిరెడ్డి ఫుడ్స్, విన్నూత్న ఫుడ్స్,**
- **ఢిల్లీ మిఠాయి వాలా, ఆగ్రా స్వీట్ షాప్స్ లలో సోదాలు**

**హైదరాబాద్:** ఇటీవల హైదరాబాద్ లో ఫుడ్ సేఫ్టీ అధికారులు విస్తృతంగా తనిఖీలు చేస్తున్న విషయం తెలిసిందే. తాజాగా అమీర్ పేటలోని పలు హోటల్లు, స్వీట్ షాపుల్లో తనిఖీలు నిర్వహించారు. నిబంధనలకు విరుద్ధంగా స్వీట్ షాప్స్ ఫుడ్ సేఫ్టీ వాసిరెడ్డి ఫుడ్స్, విన్నూత్న ఫుడ్స్, ఢిల్లీ మిఠాయి వాలా, ఆగ్రా స్వీట్ షాప్స్ ఫుడ్ సేఫ్టీ నిబంధనలు పాటించట్లేదని అధికారులు ఫైర్ అయ్యారు. ఎక్స్ పైర్ అయిన ఫుడ్ ఇంగ్రీడియంట్స్ వాడుతున్నట్లు గుర్తించారు. స్వీట్ షాప్ లో అమ్మే వస్తువులకు ఎలాంటి లేబెల్, ఎక్స్ పైరీ డేట్ లేదని ఇలాంటివి ప్రజలకు ఎలా వినియోగిస్తున్నారని ప్రశ్నించారు. కిచెన్ లో పని చేసే వారు హెడ్ కాప్స్, గ్లౌజ్, యాప్రాన్స్ వేసుకోవట్లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు.



# భద్రాద్రి రామయ్యను దర్శించుకున్న తెలంగాణ గవర్నర్

**తెలంగాణ బ్యూరో:** భద్రాచలం సీతారామచంద్రస్వామి వారిని తెలంగాణ గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ దర్శించుకున్నారు. ప్రధానాలయంలోని ధ్రువ మూర్తులను దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. ఆ తర్వాత ఆలయానికి అనుబంధంగా ఉన్న ఆంజనేయస్వామి, లక్ష్మీ తాయారు అమ్మవారిని దర్శించుకున్నారు. అనంతరం అర్చకులు ఆయనకు వేదాశీర్వచనం పలికారు. గవర్నర్‌కు స్వామివారి చిత్రపటం, ప్రసాదాలను ఆలయ ఈవో రమాదేవి అందజేశారు.

# రోడ్లు వేయలేదు కానీ..
# అప్పు చేసి మూసీని సుందరీకరిస్తారా?

- **మూసీ సుందరీకరణ ముఖ్యమా? కాలనీల్లో రోడ్లు వేయడం ముఖ్యమా?**
- **వాటర్ బోర్డుకు, వీధి లైట్లకు డబ్బులు లేవు కానీ.. లక్షా యాభైవేల కోట్లతో మూసీని సుందరీకరిస్తారా?**
- **మూసీ పక్కన ఉన్న అంతర్జాతీయ కార్యాలయాలు, మెట్రో స్టేషన్లు కూల్చేస్తారా?**
- **కేంద్రమంత్రి కిషన్ రెడ్డి**

**తెలంగాణ బ్యూరో:** గ్రేటర్ హైదరాబాద్ లో పలు చోట్ల కనీసం రోడ్లు కూడా వేయలేకపోతున్న ప్రభుత్వం .. లక్షా యాబై వేల కోట్లు ఖర్చు చేసి మూసీ సుందరీకరణ చేపట్టడం కరెక్టేనా? అంటూ కేంద్రమంత్రి కిషన్ రెడ్డి ప్రశ్నించారు. మూసీ సుందరీకరణ ముఖ్యమా? లేదంటే కాలనీల్లో రోడ్లు వేయడం ముఖ్యమా? అని ప్రశ్నించారు. వాటర్ బోర్డుకు, వీధి లైట్లకు డబ్బులు లేకపోయినా.. మూసీ సుందరీకరణ చేస్తున్నారని ఫైర్ అయ్యారు. గ్రేటర్ మున్సిపాలిటీకి, వాటర్ బోర్డ్ కి వీధి లైట్లకు డబ్బులు లేవుగానీ.. లక్ష యాబై వేల కోట్ల అప్పు తెచ్చి మూసీ సుందరీకరణ అవసరమా ? అని ప్రశ్నించారు. మూసీ పక్కన అంతర్జాతీయ స్థాయిలో బస్టాండ్, అనేక ప్రభుత్వ కార్యాలయాలు ఉన్నాయన్నారు. మూసీ పక్కన ఉన్న ప్రభుత్వ కార్యాలయాలు, బస్టాండ్, మెట్రో స్టేషన్ల పరిస్థితి ఎంటి ? అన్నారు. పేదల మీద ప్రతాపం ఎందుకు రేవంత్ అని ఆగ్రహం వ్యక్తం చేశారు. మూసి ప్రక్షాళన కు, మూసి సుందరీకరణకు బీజేపీ వ్యతిరేకం కాదని స్పష్టం చేసిందని తెలిపారు. పేదల కూడు గూడు కూలుస్తమంటే ఒప్పుకోమన్నారు. తాము ఇబ్బంది పడుతున్నామని ఏనాడైనా



మూసీ పరివాహక ప్రాంత ప్రజలు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని అడిగారా? అంటూ కిషన్ రెడ్డి ప్రశ్నించారు.

# అమోయ్ కుమార్ పై మరో ఫిర్యాదు

- **తట్టిఅన్నారం గ్రామస్తుల కంప్లెయింట్**

**తెలంగాణ బ్యూరో:** సీనియర్ ఐఏఎస్ అధికారి అమోయ్ కుమార్ కు రోజురోజుకు ఉచ్చు బిగుస్తున్నట్టు కనిపిస్తోంది. తాజాగా ఆయన మీద రంగారెడ్డి జిల్లా తట్టి అన్నారం గ్రామస్తులు ఫిర్యాదు చేశారు. తట్టి అన్నారం గ్రామం, మధురానగర్ కాలనీ ప్లాట్ ఓనర్స్ అసోసియేషన్ అధ్వర్యంలో బషీర్ బాగ్ లోని ఈడీ కార్యాలయంలో అసోసియేషన్ సభ్యులు ఫిర్యాదు చేశారు. అసోసియేషన్ అధ్యక్షుడు, ఎల్బీనగర్ కాంగ్రెస్ నాయకుడు రామ్మోహన్ గౌడ్ , బీఆర్ఎస్ పార్టీ నేత రాగిడి లక్ష్మారెడ్డి ఆధ్వర్యంలో బాధితులు ఫిర్యాదు చేశారు. దాదాపు 1000కోట్ల రూపాయల విలువ జేసే భూములను మాయం చేశారని అమోయ్ కుమార్ పై ఆరోపణలున్నాయి. ఈ భూ కుంభకోణం కేసులో ఐఏఎస్ అమోయ్ కుమార్ ఇప్పటికే ఈడీ విచారణను ఎదుర్కొన్న సంగతి తెలిసిందే.



# ఫార్మా విలేజ్ మాకొద్దు

- **ఒంటిపై కిరోసిన్ పోసుకొని నిర్వాసితుల ధర్నా**
- **కాంగ్రెస్ మండల అధ్యక్షుడి కారుపై దాడి**
- **వికారాబాద్ జిల్లా దుద్యాల మండలంలో ఉద్రిక్తత**



**తెలంగాణ బ్యూరో:** ఫార్మా విలేజ్ తమకు వద్దంటూ నిర్వాసితులు తిరగబడ్డారు. ఒంటిపై కిరోసిన్ పోసుకొని ఆందోళనకు దిగారు. ప్రజాభిప్రాయ సేకరణ సందర్భంగా తీవ్ర నిరసన తెలిపారు. దీంతో వికారాబాద్ జిల్లా దుద్యాల మండలం రోటిబండతండాలో ఉద్రిక్తత చోటు చేసుకున్నది. మండల కాంగ్రెస్ అధ్యక్షుడి కారుపై రాళ్ల దాడికి పాల్పడ్డారు. ఈ ఘటనలో ఆయనకు స్వల్ప గాయాలయ్యాయి. పంచాయతీ భవనం వద్ద పోలీసులు, నిరసనకారుల మధ్య తోపులాట చోటుచేసుకుంది. పోలీసుల లాఠీఛార్జిలో పలువురికి గాయాలయ్యాయి. స్థానికుల ఆందోళనతో ఫార్మా విలేజ్ ప్రజాభిప్రాయ సేకరణ వాయిదా పడింది.

# భారీ నష్టాల్లో సూచీలు..

### 24,200 దిగువకు నిఫ్టీ..



**ముంబయి:** గత కొన్ని రోజులుగా మదుపర్లకు కంటిమీద కునుకులేకుండా చేస్తున్న దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు.. శుక్రవారం మరోసారి భారీ నష్టాల్లో ముగిశాయి.

ఇంట్రాడేలో సెన్సెక్స్ 900 పాయింట్లు మేర నష్టపోగా.. తర్వాత కాస్త కోలుకుంది. నిఫ్టీ 24,200 దిగువకు చేరింది. బలహీన త్రైమాసిక ఫలితాలు, ఎఫ్ఐఐల అమ్మకాల కారణంగా సూచీలు వరుసగా ఐదో రోజూ నష్టపోయి రెండున్నర నెలల కనిష్ఠ స్థాయికి చేరాయి. మదుపర్ల సంపదగా భావించే బీఎస్ఈలో నమోదిత కంపెనీల మొత్తం విలువ దాదాపు రూ.6 లక్షల కోట్లు క్షీణించి దాదాపు రూ.437 లక్షల కోట్లకు చేరింది.

సెన్సెక్స్ ఉదయం 80,187.34 (క్రితం ముగింపు 80,065.16) స్వల్ప లాభాల్లో ప్రారంభమైంది. కాసేపటికే నష్టాల్లోకి జారుకుంది. రోజంతా నష్టాల్లోనే చలించింది. ఇంట్రాడేలో 79,137.98 పాయింట్ల వద్ద కనిష్ఠాన్ని తాకిన సూచీ.. చివరికి 662 పాయింట్ల నష్టంతో 79,402 వద్ద ముగిసింది. నిఫ్టీ సైతం 218.60 పాయింట్ల నష్టంతో 24,180.80 వద్ద స్థిర పడింది. డాలరుతో రూపాయి మారకం విలువ 84.09గా ఉంది.

సెన్సెక్స్‌లో ఇండస్ ఇండ్ బ్యాంక్ (18.56%) భారీ నష్టాలను చవిచూసింది. మహీంద్రా అండ్ మహీంద్రా, ఎల్అండ్‌టీ, ఎన్టీపీసీ, అదానీ పోర్ట్స్ ప్రధానంగా నష్టపోయాయి. ఐటీసీ, యాక్సిస్ బ్యాంక్, హిందుస్థాన్ యూనిలీవర్, సన్‌ఫార్మా, కోటక్ మహీంద్రా బ్యాంక్ షేర్లు లాభాల్లో ముగిశాయి. అంతర్జాతీయ విపణిలో బ్రెంట్ క్రూడ్ బ్యారెల్ ధర 74.70 డాలర్ల వద్ద కొనసాగుతుండగా.. బంగారం ఔన్సు 2,732 డాలర్ల వద్ద ట్రేడవుతోంది.

#### కారణాలు ఇవే..

బలహీన త్రైమాసిక ఫలితాలు మదుపర్లను నిరాశపరుస్తున్నాయి. పెద్ద పెద్ద, ప్రధాన కంపెనీల త్రైమాసిక ఫలితాల్లో మెరుపులు లేకపోవడం సూచీల పతనానికి కారణమని అనలిస్టులు చెబుతున్నారు. గతేడాదితో పోలిస్తే లాభంలో 40 శాతం క్షీణత నమోదుచేసిన ఇండస్ ఇండ్ బ్యాంక్.. నేడు ఇంట్రాడేలో ఏకంగా 19 శాతం నష్టపోయింది. సెన్సెక్స్ 130 పాయింట్లు పడడంలో ఈ స్టాక్‌ది కీలక భూమిక.

విదేశీ మదుపర్ల అమ్మకాలు కూడా మన సూచీలపై ఒత్తిడి పెంచుతున్నాయి. గత 19 సెషన్లుగా ఎఫ్ఐఐలు విక్రయదారులుగా కొనసాగుతున్నారు. ఈ ఏడాది ఎన్నడూ లేనిరీతిలో అమ్మకాలకు తెగబడుతున్నారు. గురువారం నాటి ట్రేడింగ్‌లో రూ.5,062 కోట్ల విలువైన షేర్లను వీరు విక్రయించగా.. డీఐఐలు రూ.3,620 కోట్ల విలువైన షేర్లను కొనుగోలు చేశారు. త్వరలో జరగనున్న అమెరికా ఎన్నికల ప్రభావం కూడా మన మార్కెట్లపై కనిపిస్తోంది. రిపబ్లికన్ అభ్యర్థి డొనాల్డ్ ట్రంప్, డెమోక్రటిక్ అభ్యర్థి కమలాహారిస్‌ల మధ్య గట్టి పోటీ నెలకొన్నప్పటికీ.. ట్రంప్ వైపు మొగ్గు ఉందన్న అంచనాలు అమెరికాలో బాండ్ ఈల్డ్స్, డాలర్ బలపడడానికి కారణమవుతున్నాయని అనలిస్టులు చెబుతున్నారు.

# ఐపీఓకు ముందు స్విగ్గీ దూకుడు..

### మరో కొత్త సేవలకు శ్రీకారం




**న్యూఢిల్లీ:** త్వరలో పబ్లిక్ ఇష్యూకు రాబోతున్న ప్రముఖ ఫుడ్ డెలివరీ ప్లాట్‌ఫామ్ స్విగ్గీ మరో కొత్త తరహా సేవలకు శ్రీకారం చుట్టింది. విదేశాల్లో ఉంటున్న వారు భారత్‌లో ఉండే తమ బంధుమిత్రులకు ఫుడ్ ఆర్డర్ చేసుకునేలా 'ఇంటర్నేషనల్ లాగిన్' సదుపాయాన్ని తీసుకొచ్చింది. అమెరికా, కెనడా, జర్మనీ, యూకే తదితర దేశాల నుంచి ఈ సదుపాయాన్ని వినియోగించుకోవచ్చని స్విగ్గీ ఓ ప్రకటనలో తెలిపింది.

స్విగ్గీలో ఫుడ్ ఆర్డర్‌తో పాటు స్విగ్గి ఇన్‌స్టామార్ట్‌లో వస్తువులు, డైనవుట్ ద్వారా టేబుల్స్ కూడా బుక్ చేయొచ్చని స్విగ్గీ తెలిపింది. ఇంటర్నేషనల్ క్రెడిట్ కార్డులు, యూపీఐ ద్వారా చెల్లింపులు చేయొచ్చని పేర్కొంది. విదేశాల్లో ఉంటున్న వారు భారత్‌లో నివసిస్తున్న తమ వారిని సర్‌ప్రైజ్ చేసేందుకు ఈ సదుపాయం వినియోగించుకోవచ్చని స్విగ్గీ సహ వ్యవస్థాపకులు ఫణి కిషన్ పేర్కొన్నారు.

త్వరలో స్విగ్గీ ఐపీఓకు రాబోతోంది. ఇప్పటికే సెబీ నుంచి ఆమోదం పొందిన ఆ సంస్థ.. సుమారు రూ.10వేల కోట్లు మార్కెట్ నుంచి సమీకరించనుంది. ఫ్రెష్, ఆఫర్ ఫర్ సేల్ రూపంలో షేర్లను విక్రయించనుంది. ఈ క్రమంలోనే ఇటీవల ప్లాట్‌ఫామ్ ఫీజు పెంచింది. దీంతో పాటు ఆహార నాణ్యతకు సీల్, బోల్ట్ పేరుతో 10 నిమిషాల్లోనే ఫుడ్ డెలివరీ, బల్క్ ఆర్డర్ల కోసం 'ఎక్స్‌ఎల్' పేరిట కొత్త తరహా సేవలకు శ్రీకారం చుడుతూ వస్తోంది. తాజాగా ఇంటర్నేషనల్ లాగిన్ సదుపాయాన్ని తీసుకురావడం గమనార్హం.

### ప్రధానమంత్రి ముద్ర యోజన

# రుణ పరిమితి రెట్టింపు




**న్యూఢిల్లీ:** ప్రధానమంత్రి ముద్ర యోజన రుణ పరిమితిని కేంద్రం పెంచింది. ఈ పథకం కింద అందించే రుణాలను రూ.10లక్షల నుంచి రూ.20లక్షలకు పెంచుతున్నట్లు ఆర్థిక మంత్రిత్వ శాఖ ప్రకటించింది. సూక్ష్మ, చిన్నతరహా సంస్థలకు రుణాలను అందించడమే లక్ష్యంగా కేంద్రం తీసుకొచ్చిన ఈ పథకానికి సంబంధించి రుణ పరిమితిని పెంచుతున్నట్లు బడ్జెట్‌లో ఇదివరకే నిర్మలా సీతారామన్ ప్రకటించారు.

ఈ పథకంలో మూడు రకాల రుణాలు ఉంటాయి. శిశు రుణాల కింద రూ.50,000 వరకు, కిశోర రుణాల కింద రూ.50,000 నుంచి రూ.5 లక్షల వరకు, తరుణ్ రుణాల కింద రూ.5-10 లక్షల మేర ఆర్థిక తోడ్పాటును అందిస్తున్నారు. అయితే తాజాగా తరుణ్ ప్లస్ పేరిట కొత్త కేటగిరీని జోడించారు. ఈతరహా రుణ పరిమితిని రూ.10 లక్షల నుంచి రూ.20 లక్షలకు పెంచుతూ నిర్ణయం తీసుకుంది. అయితే ఇంతకుముందు ఎవరైతే ఈతరహా రుణాలు పొంది వాటిని తిరిగి చెల్లించి ఉంటారో వారికి మాత్రమే ఈ రుణాలు అందుతాయని స్పష్టంచేసింది. 2015లో కేంద్రం పీఎంఎంవైను ప్రారంభించింది. ఔత్సాహిక పారిశ్రామికవేత్తలకు నిధులు సమకూర్చాలనే ఉద్దేశంతో కేంద్రం దీన్ని తీసుకొచ్చింది.




# మళ్లీ సుందరే



**పుణే:** సిరీస్ సమం చేయాలంటే గెలవక తప్పని మ్యాచ్. స్పిన్ పిచ్ మీద బౌలర్లు న్యూజిలాండ్‌ను స్వల్ప స్కోర్‌కే ఆలౌట్ చేశారు. ఇక భారీ స్కోర్ అందించి జట్టును గట్టెక్కించాల్సిన బ్యాటర్లు చేతులెత్తేశారు. టర్నింగ్ పిచ్ మీద మేము ఆడలేమంటూ.. చెత్త షాట్లతో వికెట్ పారేసుకున్నారు. ఫలితంగా.. పట్టుబిగించాల్సిన చోట టీమిండియా 156 పరుగులకే కుప్పకూలింది. మిచెల్ సాంట్నర్(7/53) అత్యుత్తమ గణాంకాలు నమోదు చేస్తూ రోహిత్ సేనను దెబ్బకొట్టగా.. కెప్టెన్ టామ్ లాథమ్(86), వికెట్ కీపర్ టామ్ బ్లండెల్(30 నాటౌట్)లు తాపీగా ఆడుతూ స్కోర్ బోర్డును ఉరికించారు.

బెంగళూరు టెస్టులో జయభేరి మోగించిన న్యూజిలాండ్ పుణే టెస్టులోనూ పట్టు బిగిస్తోంది. రెండో టెస్టులో తొలి రోజు మనదైతే.. రెండో రోజు న్యూజిలాండ్‌ది. ఈ రెండు రోజులు మొత్తంగా స్పిన్నర్లదే హవా నడిచింది. స్పిన్ అస్త్రంతో కివీస్‌ను దెబ్బ కొట్టాలనుకున్న భారత్ చివరకు అదే ఉచ్చులో విలవిలలాడింది. బంతి టర్న్ అవుతుందని తెలిసినా భారత స్టార్ ఆటగాళ్లు అనవసర షాట్లు ప్రయత్నించి వికెట్ పారేసుకున్నారు. దాంతో, భారీ ఆధిక్యం సాధించి కివీస్‌ను ఒత్తిడిలోకి నెట్టాలనుకున్న రోహిత్ శర్మ వ్యూహం ఫలించలేదు. బదులుగా టీమిండియాపైనే పర్యాటక జట్టు ఒత్తిడిని పెంచేసింది.

సాంట్నర్ (7/53) తిప్పేయగా ఏ ఒక్కరూ క్రీజులో నిలబడలేకపోయారు. రెండో రోజు తొలి సెషన్‌లోనే శుభ్‌మన్ గిల్(30) వికెట్ తీసిన సాంట్నర్.. ఆ కాసేపటికే విరాట్ కోహ్లీ(1)ను బౌల్డ్ చేశాడు. ఆ షాక్ నుంచి తేరుకునేలోపే కుదురుకున్న యశస్వీ జైస్వాల్(30)ను గ్లెన్ ఫిలిఫ్స్ బోల్తా కొట్టించాడు. అంతే.. అక్కడితో భారత ఇన్నింగ్స్ పేకమేడను తలపించింది. రిషభ్ పంత్(18), సర్ఫరాజ్ ఖాన్(11)లు ధాటిగా ఆడబోయి ఔటయ్యారు. అయితే.. టీమిండియా 150 కొట్టిందంటే అదంతా రవీంద్ర జడేజా(38), వాషింగ్టన్ సుందర్(18)ల చలవే.

తొలి ఇన్నింగ్స్‌లో 7 వికెట్లతో న్యూజిలాండ్ నడ్డివిరిచిన సుందర్(4/56) రెండో ఇన్నింగ్స్‌లోనూ వికెట్ల వేట కొనసాగించాడు. తొలుత ఓపెనర్ డెవాన్ కాన్వే(17)ను ఎల్బీగా ఔట్ చేసి బ్రేకిచ్చాడు. మరోవైపు అశ్విన్ తన మ్యాజిక్ చూపిస్తూ విల్ యంగ్(23)ను వికెట్ల ముందు దొరకబుచ్చుకున్నాడు. కివీస్‌ను మరింత ఒత్తిడికి గురి చేస్తూ రచిన్ రవీంద్ర(9)లను , డారిల్ మిచెల్(18)లను సుందర్ డగౌట్ చేర్చాడు. అయితే.. ఓపెనర్ టామ్ లాథమ్(86) మాత్రం క్రీజులో పాతుకుపోయాడు. మిచెల్ ఔటయ్యాక టామ్ బ్లండెల్(30 నాటౌట్) తో కలిసి కీలక భాగస్వామ్యం నెలకొల్పాడు. భారత బౌలర్లను విసిగిస్తూ ఐదో వికెట్‌కు 60 పరుగులు జోడించాడు.

కొరకరాని కొయ్యలా మారిన ఈ జోడీని సుందర్ విడదీశాడు. సెంచరీ దిశగా దూసుకెళున్న డేంజరస్ లాథమ్‌ను ఎల్బీగా వెనక్కి పంపాడు. ఆ క్షణం.. హమ్మయ్యా.. అని ఊపిరి పీల్చుకున్నారు. అనంతరం గ్లెన్ ఫిలిఫ్స్(9 నాటౌట్).. ఆడారు. రెండో రోజు ఆట ముగిసే సరికి న్యూజిలాండ్ 5 వికెట్ల నష్టానికి 198 పరుగులు చేసి.. ఆధిక్యాన్ని 301కి పెంచుకుంది. ఈ టెస్టులో ఓటమి తప్పాలంటే బెంగళూరు టెస్టు రెండో ఇన్నింగ్స్‌లో చెలరేగినట్టు భారత బ్యాటర్లు తమ తడాఖా చూపించాలి.

# క్రికెట్‌లో అరుదైన చెత్త ఫీట్..

### 2 పరుగులు కొట్టేలోపే 8 మంది ఔట్



**సిడ్నీ:** క్రికెట్‌లో బౌలర్లపై బ్యాటర్లదే హవా అంటుంటారు. అది తప్పని బౌలర్లూ నిరూపిస్తుంటారు. ఆరంభం అద్భుతంగా ఉన్నప్పటికీ.. క్షణాల్లో కుప్పకూలి కష్టాలను కొనితెచ్చుకుంటాయి కొన్ని టీమ్‌లు. ఆ జట్టు డిఫెండింగ్ ఛాంపియన్ అయితే.. అభిమానులను ఇంకాస్త బాధగానే ఉంటుంది. ఆస్ట్రేలియా దేశవాళీ క్రికెట్‌లోనూ ఇలాంటిదే చోటు చేసుకుంది. ఇంతకీ జరిగిందంటే?

ఆస్ట్రేలియా దేశవాళీ క్రికెట్‌లో వన్డే కప్‌కు ప్రాధాన్యత ఉంటుంది. డిఫెండింగ్ ఛాంపియన్‌గా బరిలోకి దిగిన వెస్ట్రన్ ఆస్ట్రేలియాకు టాస్మానియా జట్టు చుక్కలు చూపించింది. ఆష్టన్ టర్నర్, జోష్ ఇంగ్లిస్, జే రిచర్డ్‌సన్ వంటి అంతర్జాతీయ ఆటగాళ్లు కలిగిన వెస్ట్రన్ తొలుత బ్యాటింగ్ చేసింది. టాస్మానియా దెబ్బకు 53 పరుగులకే ఆలౌటైంది. ఓపెనర్ ఆర్కీ షార్ట్ (22) టాప్ స్కోరర్. అతడితోపాటు బాన్‌క్రాఫ్ట్ (14) మాత్రమే రెండంకెల స్కోరు చేయడం గమనార్హం.

ఒక దశలో 51/2తో మంచి స్థితిలోనే ఉన్న వెస్ట్రన్ ఆస్ట్రేలియాను టాస్మానియా బౌలర్లు కేవలం రెండు పరుగుల్లోపే మిగతా ఎనిమిది వికెట్లను పడగొట్టారు. మరీ ముఖ్యంగా ఆ జట్టులో వరుసగా ఆరుగురు బ్యాటర్లు డకౌట్‌గా పెవిలియన్‌కు చేరారు. టాస్మానియా బౌలర్ వెబ్‌స్టర్ కేవలం 17 పరుగులే ఇచ్చి ఆరు వికెట్లు పడగొట్టాడు. స్టాన్‌లేక్ (3/12), టామ్ రోజెర్స్ (1/12) సహకారం అందించారు. అనంతరం లక్ష్య ఛేదనలో టాస్మానియా 3 వికెట్లను కోల్పోయి 8.3 ఓవర్లలోనే విజేతగా నిలిచింది. మిచెల్ ఓవెన్ (29), మాథ్యూ వేడ్ (21లి) రాణించారు.

# 'వాషింగ్టన్'పై రెండేళ్ల కిందటే గంభీర్ దృష్టి

### మాజీ క్రికెటర్ శ్రీధరన్ శ్రీరామ్



**న్యూఢిల్లీ:** న్యూజిలాండ్‌తో రెండో టెస్టులో భారత యువ స్పిన్ ఆల్‌రౌండర్ వాషింగ్టన్ సుందర్ ఏడు వికెట్ల ప్రదర్శన చేశాడు. దాదాపు మూడేళ్ల తర్వాత అంతర్జాతీయ టెస్టు క్రికెట్‌లోకి అడుగుపెట్టిన అతడిని తీసుకోవడంపై ఎన్నో విమర్శలు వచ్చాయి. కానీ, తొలి ఇన్నింగ్స్‌లో బౌలింగ్‌ను చూశాక చాలామంది ప్రధాన కోచ్ గౌతమ్ గంభీర్ నిర్ణయాన్ని అభినందించారు. సుందర్ ఎంపిక తనను మాత్రం ఎలాంటి ఆశ్చర్యానికి గురి చేయలేదని మాజీ క్రికెటర్, కోచ్ శ్రీధరన్ శ్రీరామ్ వ్యాఖ్యానించాడు. సుందర్ గురించి గంభీర్ రెండేళ్లకిందటే తనతో కీలక వ్యాఖ్యలు చేశాడని గుర్తుచేసుకున్నాడు. గంభీర్‌తో కలిసి ఐపీఎల్‌లో లఖ్‌నవూ సూపర్ జెయింట్స్‌కు శ్రీరామ్ పనిచేశాడు.

'రెండేళ్ల కిందట లఖ్‌నవూ డగౌట్‌లో గంభీర్‌తో కూర్చొని ఉన్నా. ఆ సమయంలో వాషింగ్టన్ సుందర్ గురించి ప్రస్తావన వచ్చింది. అతడిని జట్టు కోసం అత్యంత తక్కువగా వాడుకుంటున్నారనేది అతడి భావన. గౌతమ్ గంభీర్ ప్రధాన కోచ్‌గా బాధ్యతలు తీసుకున్నప్పటినుంచి తప్పకుండా సుందర్‌కు అవకాశాలు వస్తాయని అనుకున్నా. అన్ని ఫార్మాట్లలోనూ ఆడతాడు. సుందర్ ప్రదర్శనపై గంభీర్‌కు ఉన్న నమ్మకం అలాంటిది. కేవలం బౌలర్‌గానే కాకుండా.. అతడిలో మంచి బ్యాటర్ ఉన్నాడనేది గంభీర్ అభిప్రాయం. ఇలాంటి క్రికెటర్లను కోచ్ ఎప్పుడూ ప్రోత్సహిస్తూ ఉంటాడు. రిస్ట్ స్పిన్నర్ కంటే ఫింగర్ స్పిన్నర్ అవసరం ఉందనే భావనతో సుందర్‌కు అవకాశం దక్కింది" అని తెలిపాడు.

#### నేనిచ్చే సూచనదే..

"ఐపీఎల్ 2022 సీజన్ సందర్భంగా.. బంతితో కొత్తగా ఏమైనా ప్రయత్నించాలా? అని సుందర్ నన్ను అడిగాడు. ఆ సమయంలో ఒకటే సలహా ఇచ్చా. బంతిని మరింత స్పిన్ తిప్పడంపై దృష్టిసారించమన్నా. రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరుతో ఉన్నప్పుడు మేమిద్దరం కలిసి పనిచేశాం. ఇప్పుడూ నేను అతడికి ఇదే సందేశం ఇస్తా. సుందర్‌కు ఎత్తు అడ్వాంటేజ్. దాంతో బౌన్స్‌ను రాబట్టడం సులువు. అదే సమయంలో బంతిని కాస్త ఎక్కువగా తిప్పితే పిచ్ నుంచి ఇంకా సహకారం దొరుకుతుంది.

# జీవితకాల నిషేధం ఎత్తేసిన ఆస్ట్రేలియా..

### వార్నర్ కల నిజమయ్యేనా..?

**సిడ్నీ:** అంతర్జాతీయ క్రికెట్‌కు వీడ్కోలు పలికిన ఆస్ట్రేలియా మాజీ ఓపెనర్ డేవిడ్ వార్నర్‌కు పెద్ద ఊరట. సుదీర్ఘ కెరీర్‌లో మాయని మచ్చలా నిలిచిన సాండ్ పేపర్ వివాదం నుంచి ఎట్టకేలకు డేవిడ్ భాయ్ బయటపడ్డాడు. ఆరేండ్లుగా అతడిని కెప్టెన్‌గా కాకుండా విధించిన జీవితకాల నిషేధాన్ని క్రికెట్ ఆస్ట్రేలియా ఎత్తేసింది. దాంతో, ఇకపై వార్నర్ బిగ్‌బాష్ లీగ్‌లో సారథిగా ఎంపికయ్యే అవకాశముంది. ఇంతకూ వార్నర్ ఈ వివాదంలో ఎలా చిక్కుకున్నాడో తెలుసా?

ఆస్ట్రేలియా జట్టు 2018 మార్చిలో దక్షిణాఫ్రికా పర్యటనకు వెళ్లింది. కేప్‌టౌన్‌లో టెస్టు మ్యాచ్ సమయంలో ఆసీస్ ఆటగాడు కామెరూన్ బ్యాన్‌క్రాఫ్ట్ సాండ్‌పేపర్‌తో బంతిని రుద్దుతూ కెమెరా కంట పడ్డాడు. అతడిపై విచారణ జరపగా.. బాల్ ట్యాంపరింగ్‌లో వార్నర్, స్టీవ్ స్మిత్‌ల హస్తం కూడా ఉందని తేలింది. దాంతో, ఆసీస్ ఆటగాళ్లపై మీడియాలో తీవ్ర విమర్శలు వెల్లువెత్తాయి.



ఈ విషయాన్ని సీరియస్‌గా తీసుకున్న ఆస్ట్రేలియా బోర్డు.. వార్నర్, స్మిత్‌లు జాతీయ జట్టుకు కెప్టెన్సీ చేయకుండా జీవితకాల నిషేధం విధించింది. అయితే.. అందులో తన తప్పు లేదని వార్నర్ మొత్తుకున్నా ఎవరూ నమ్మలేదు. ఇప్పుడు ఆసీస్ బోర్డు వార్నర్‌పై సస్పెన్షన్‌ను ఎత్తేయడంతో 6 ఏండ్ల న్యాయపోరాటం ఫలించింది. ఓ దశలో తన కెరీర్‌ను ప్రశ్నార్థకం చేసిన సాండ్ పేపర్ వివాదం గురించి వార్నర్ వీడ్కోలు అనంతరం కీలక వ్యాఖ్యలు చేశాడు. 'నేను నా ఆత్మకథ రాస్తున్నా. పుస్తకం ద్వారా ఎన్నో సంచలన విషయాలను మీతో పంచుకోబోతున్నా. ఆ బుక్ ఎందరినో షాక్‌కు గురి చేస్తుంది. అంతేకాదు నా కెరీర్‌ను కుదిపేసిన సాండ్‌పేపర్ వివాదం గురించి కూడా ప్రస్తావించబోతున్నా' అని వార్నర్ వెల్లడించాడు. దాంతో, డేవిడ్ భాయ్ ఏం సంచలన విషయాలు చెబుతాడు? అని అభిమానులు ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. సాండ్ పేపర్ వివాదం నుంచి బిగ్ రిలీఫ్ లభించడంతో వార్నర్.. బీబీఎల్‌లో సిడ్నీ థండర్స్ జట్టుకు కెప్టెన్ అయ్యే అవకాశముంది.




# 2కు బన్ని రెమ్యూనరేషన్ ఎంత?


ంస అల్లు అర్జున్ ఎంత రెమ్యూనరేషన్ తీసు
ఇప్పుడు ఈ ప్రశ్న నెట్టింట తెగ వైరల్
ు అర్జున్ దాదాపుగా 100 కోట్లు
డంటూ లీకులు వస్తున్నాయి. వంద కోట్లు ప్లస్
కూడా అంటున్నారు. నిజానికి బన్ని ఈ
మూడేండ్ల టైమ్ కేటాయించారు. అందుకే కాస్త
సినట్టు తెలుస్తోంది. అయితే ఫిలింనగర్ విని
ల ప్రకారం.. అల్లు అర్జున్ పుష్ప 2 సినిమాకు
సుకోవడం లేదు.. సినిమాలో షేర్ తీసుకుం
లా అంటే టోటల్ సినిమా టర్నోవర్ లో

27శాతం బన్నీకి ఇవ్వాలి. అంటే ఇప్పుడు పుష్ప 2 సినిమా 1000 కోట్లకు పైగా గ్రాస్ టర్నోవర్ చేస్తే.. 270 కోట్లు బన్నీ కి ఇవ్వాల్సి వుంటుంది.

సినిమా నిర్మాణానికి 500 కోట్ల వరకు ఖర్చు అయి వుంటుందని అంచనా. ఖర్చులు, బన్నీ పార్ట్ పోగా మిగిలిన దాంట్లో దర్శకుడు సుకుమార్ కు కూడా షేర్ ఇవ్వాలి. అపై మిగిలినది నిర్మాతలకు లాభం అన్నమాట. ఈ సంగతి ఎలా వున్నా మూడేళ్లు శ్రమపడి ఒక సినిమా చేయడం మాత్రమే కాదు, పుష్ప 2 అనే బ్రాండ్ క్రియేట్ చేసుకున్నందుకు బన్నీ కి వచ్చిన అదాయం 270 కోట్లు.

# రియా చక్రవర్తికి బిగ్ రిలీఫ్ బిగ్ రిలీఫ్

సుశాంత్ సింగ్ రాజ్‌పుత్ మృతి కేసులో అతడి ప్రియురాలు, నటి రియా చక్రవర్తి ప్రమేయం గురించి విచారణ జరుగుతోంది. అయితే ఈ కేసులో రియా చక్రవర్తికి పెద్ద ఊరట లభించింది. సెంట్రల్ బ్యూరో ఆఫ్ ఇన్వెస్టిగేషన్ (సిబిఐ), మహారాష్ట్ర ఇమ్మిగ్రేషన్ బ్యూరో దాఖలు చేసిన పిటిషన్‌లను సుప్రీంకోర్టు కొట్టివేసింది. రియాకు వ్యతిరేకంగా లుక్ అవుట్ సర్క్యులర్‌లను (ఎల్‌ఓసి) రద్దు చేస్తూ బాంబే హైకోర్టు ఇచ్చిన నిర్ణయాన్ని సుప్రీం సమర్థించింది. ఈ తీర్పు రియా చక్రవర్తి సోదరుడు షోక్ , ఆమె తండ్రి లెఫ్టినెంట్ కల్నల్ ఇంద్రజిత్ చక్రవర్తి, ఆర్మీ వెటరన్‌లకు కూడా ఉపశమనం కలిగించింది. ఎందుకంటే సుప్రీం కోర్టు వారికి అనుకూలంగా హైకోర్టు నిర్ణయాన్ని సమర్థించింది. ఇంతకుముందే అంటే ఫిబ్రవరిలో బాంబే హైకోర్టు వారిపై ఉన్న ఎల్.ఓ.సీని రద్దు చేసింది. ఎల్.వో.సి అంటే లుక్ అవుట్ సర్క్యులర్ (విదేశాలకు వెళ్లకుండా).. రియా చక్రవర్తి, ఆమె సోదరుడు , ఆమె తండ్రికి వ్యతిరేకంగా సీబీఐ జారీ చేసిన సర్క్యులర్. ఇది సుప్రీం తీర్పుతో ఇక వర్తించదు. సీబీఐ సుప్రీం కోర్టులో ఈ హైకోర్టు నిర్ణయాన్ని సవాలు చేయగా సుప్రీం దానిని ఇప్పుడు కొట్టివేసింది. బాలీవుడ్ నటుడు సుశాంత్ సింగ్ రాజ్‌పుత్ మరణంపై సీబీఐ దర్యాప్తులో భాగంగా వాస్తవానికి లుక్ అవుట్ సర్క్యులర్ జారీ అయింది. న్యాయమూర్తుల బెంచ్ బీఆర్ గవాయి, కె.వి. విశ్వనాథన్ సీబీఐ వేసిన పిటిషన్ పనికిమాలినదిగా కనిపిస్తోందని, నిందితులు ఉన్నత స్థాయి వ్యక్తులు కావడం వల్లనే దీనిని దాఖలు చేసినట్లుగా కనిపిస్తోందని వ్యాఖ్యానించారు. జస్టిస్ గవాయ్ తాను పనికిమాలిన పిటిషన్‌గా పేర్కొన్న దానిని మళ్లీ దాఖలు చేయకుండా సీబీఐ తరపు న్యాయవాదిని హెచ్చరించారు. ఇద్దరు వ్యక్తులు సమాజంలో బలమైన సంబంధాలను కలిగి ఉన్నారని ఆయన తెలిపారు. న్యాయవాది ఈ విషయాన్ని వాయిదా వేయాలని అభ్యర్థించినప్పుడు, న్యాయస్థానం ఒత్తిడి చేస్తే, న్యాయస్థానం ఖర్చులు విధించడాన్ని, సీబీఐకి కొన్ని అక్షింతలు వేయడాన్ని పరిగణించవచ్చని సూచించింది.



సినిమా



# మీ పండుతోందా?

మీనాక్షి చౌదరి ఇటీవల బాగా ట్రెండింగ్ లోకి వచ్చింది. వరసగా సినిమా అవకాశాలు వస్తున్నాయి. శ్రీలీల సక్సెస్ రేట్ తగ్గిపోవడంతో.. స్టార్ డైరెక్టర్లు, పెద్ద పెద్ద ప్రొడక్షన్ సంస్థలు మీనాక్షి వెంట పడ్డారు. తెలుగు ఇండస్ట్రీలోనే కాదు.. తమిళంలోనూ మీనాక్షికి అవకాశాలు బాగా వస్తున్నాయి. ఇప్పటికే విజయ్ 'గోట్' సినిమా చేసింది. ఓవైపు తెలుగులో బిజీగా ఉంటూనే, మరోవైపు తమిళ్ నుంచి వస్తున్న క్రేజీ ఆఫర్లను ఒడిసి పట్టుకుంటోంది ఈ బ్యూటీ. ఇందులో భాగంగా మరో ఇంట్రెస్టింగ్ మూవీకి అడుగు దూరంలో ఉంది. తమిళ్ లో శింబు సరసన ఓ సినిమా చేయబోతోంది మీనాక్షి. త్వరలోనే అశ్వత్ మరిముత్తు (ఓరి దేవుడా మూవీ ఫేమ్) దర్శకత్వంలో ఓ సినిమా చేయబోతున్నాడు శింబు. ఈ సినిమాతో పాత శింబును చూస్తారని అతడు ఊరిస్తున్నాడు. ఇందులో హీరోయిన్ గా మీనాక్షిని దాదాపు ఫైనల్ చేశారు. తెలుగులో 'లక్కీ భాస్కర్', 'మట్కా', 'మెకానిక్ రాకీ' సినిమాలు నెల రోజుల గ్యాప్ లో థియేటర్లలోకి రాబోతున్నాయి. చేతిలో మరో 3 సినిమాలున్నాయి. దీనికి తోడు తమిళంలోనూ బంపర్ ఆఫర్ కొట్టేసింది.



# లవ్ రెడ్డి నటుడిని చితకబాదిన మహి

సినిమాలో నెగిటివ్ పాత్రలు చేసిన వారు బయట కనిపిస్తే కొంతమందికి విపరీతమై
వస్తుంది. వారిని తిడతారు.. కొడతారు కూడా.. గతంలో ఇటువంటి వార్తలు వినే వా
ప్రస్తుతం సినిమాలకు అంతగా కనెక్ట్ అయిపోయి.. నటులు బయట కనిపిస్తే.. తి
ప్రేక్షకులు ఉన్నారా? తాజాగా అదే జరిగింది. లవ్ రెడ్డి అనే సినిమా ఇటీవల విడుద
చాలా మందికి ఈ మూవీ రిలీజ్ అయినట్టు కూడా తెలియదు. అయితే హైదరాబా
థియేటర్ కు చిత్రబృందం వెళ్లింది.. ప్రేక్షకుల రియాక్షన్ తెలుసుకొనేందుకు థియే
వెళ్లారు. కాగా మూవీ అయిపోయిన అనంతరం సినిమా బాగుందా? అంటూ చిత్ర
ప్రేక్షకులను అడుగుతుండగా.. ఒక మహిళ వచ్చి లవ్ రెడ్డి తండ్రి పాత్రలో నటించి
రామస్వామిపై దాడి చేసింది. నిజాంపేట జీపీఆర్ మల్టీప్లెక్స్ థియేటర్‌కు వెళ్లిన
చిత్రయూనిట్‌కు ఈ చేదు అనుభవం ఎదురైంది. ఈ సినిమా చూసి ఎమోషనల్ అ
మహిళ ప్రేమికులను విడదీస్తావా? అంటూ రామస్వామిని కొట్టింది. అయితే పక్క
నటులు హీరో అంజన్ రామచంద్ర, హీరోయిన్ శ్రావణి, దర్శకుడు స్మరణ్ రెడ్డి ఇత
ఆమెను అడ్డుకొని ఇది మూవీ అని నచ్చజెప్పారు. ఇప్పుడు ఈ వీడియో సోషల్ మీ
వైరల్ అవుతోంది. నిజంగానే ఆ మహిళ నటుడిని కొట్టారా? లేదంటే.. మూవీ ప్రమో
భాగంగా ఇటువంటి ప్లాన్ ఏమైనా చేశారా? అంటూ కొందరు నెటిజన్లు ప్రశ్నిస్తున్నా

Printed , Published & Owned by GADDAMEDI BALARAJU, Printed, at YAGNA PRINTERS AND PUBLICATIONS # 18-105/4,Opp:SBI,Hanumanpet,Malkajgiri (M),Medchal-Malkajgiri District,Telangana State-500047 And Publishedat H. NO: 4-54-246,.Maqdum Nagar, Jagathgirigutta,IDA Jeedimetla,Balanagar Township,Medchal-Malkajgiri ,Telangana-500037 Editor : GADDAMEDI BALARAJU Cell: 9848802025 RNI.No. APTEL/2009/29786.